## మన ఊరు మన బడి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి 2లో..

కరీంనగర్ వార్త

గురువారం 1, డిసెంబర్, 2022 16 పేజీలు

# మంత్రి గంగులకు సీబిఐ నోటీసులు



2 లో..

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: నకిలీ ఐపిఎస్ ఆఫీసర్‌గా అవతారమెత్తి మోసాలకు పాల్పడుతున్న శ్రీనివాస్ వ్యవహారంలో,రాష్ట్ర బిసి సంక్షేమపౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు నోటీసులు ఇవ్వడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. బుధవారం కరీంనగర్‌లోని మంత్రి నివాసంకు చేరుకున్న సీబిఐ అధికారులు గురువారం ఢిల్లీలోని సిబిఐ కార్యాలయానికి రావాలని నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.



నోటీసులపై స్పందించిన మంత్రి 2 లో..

## నయా ట్రెండ్‌కు తెరలేపిన ఉపఎన్నికలు



2 లో..

**రాష్ట్రంలో ఉపఎన్నికలు చాలా కాస్ట్లీ గురు**

**రాబోయే ఎలక్షన్స్‌లో గెలవాలంటే భారీగా కాసులు పెట్టాల్సిందే**

కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్రంలో రెండు చోట్ల జరిగిన ఉపఎన్నికలు నయా ట్రెండ్‌కు తెరలేపాయనే చెప్పుకోవచ్చు.గతంలో రూలింగ్ గవర్నమెంట్స్ అయితే సాధారణంగా ఉపఎన్నికలను పెద్ద సీరియస్‌గా తీసుకోకపోయేవి.కానీ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. పోటి చేసి తప్పకుండా గెలిచి తీరాలనే ఉద్దేశ్యంతో రూలింగ్ గవర్నమెంట్ ఒక వైపు,ఏ విధంగానైన గెలిచి ఉనికిని చాటుకోవాలని మరో వైపు ప్రతిపక్షాలు వ్యూహాలు రచిస్తున్నాయి. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలకు ప్రతీ వ్యూహాలు అంతే కాకుండా సిట్టింగ్ స్థానాలను చేజార్చుకోవద్దని భారీగా కాసులు కూరిపిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నాయి.

## వృక్షజాతుల రక్షణలో సింగరేణి



2లో..

రామగిరి, ప్రభాతవార్త: అంతరించిపోతున్న పురాతన వృక్షజాతులను కాపాడటంలో సింగరేణి ముఖ్య పాత్రను పోషిస్తోంది. దానికి నిదర్శనమే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్ట్ విభాగం ప్రత్యేక చర్యలతో పెంచుతున్న మొక్కలు.

## కాంగ్రెస్,బిజెపి పాలనలో రైతులు మోసపోయారు



2లో..

సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఆకుపచ్చ తెలంగాణ గొల్లపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ సభలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

# మంత్రి గంగులకు సీబిఐ నోటీసులు

**నోటీసులపై స్పందించిన మంత్రి**

### మొదటి పేజీ తరువాయి...

నకిలీ ఐపిఎస్ ఆఫీసర్‌గా అవతారమెత్తి మోసాలకు పాల్పడుతున్న శ్రీనివాస్ వ్యవహారంలో,రాష్ట్ర బిసి సంక్షేమపౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు నోటిసులు ఇవ్వడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. బుధవారం కరీంనగర్‌లోని మంత్రి నివాసంకు చేరుకున్న సీబిఐ అధికారులు గురువారం ఢిల్లీలోని సిబిఐ కార్యాలయానికి రావాలని నోటిసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్రీనివాస్ గత కొంతకాలంగా నకిలీ ఐపిఎస్‌గా చలామణి అవుతూ ఢిల్లీ లెవల్‌లో మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు తెలుసుకున్నారు.మూడు రోజుల క్రితం ఢిల్లీలోని తమిళనాడు భవన్‌లో శ్రీనివాస్‌ను సిబిఐ అధికారులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ వద్ద నుంచి కీలక సమాచారం తెలుసుకొని,ఫోన్ డేటా ఆధారంగా దర్యాప్తును కొనసాగిస్తున్నారు.



అతడితో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు కూడా నోటిసులు జారిచేస్తున్నారు. అందులో భాగంగానే మంత్రి గంగుల కమలాకర్‌కు నోటిసులు జారిచేశారు. ఈ మద్య కాలంలో జరిగిన కాపు సమ్మేళనంలో మంత్రి గంగుల కమలాకర్,ఎంపి గాయత్రి రవితో దిగిన సెల్ఫీ ఫోటోలు వైరల్‌గా మారాయి.దీంతో మంత్రి గంగుల కమలాకర్‌కు శ్రీనివాస్‌తో ఉన్న సంబంధాలపై ఆరాతీసేందుకు సిబిఐ అధికారులు నోటిసులు జారి చేసినట్లు తెలుస్తుంది. సమాజంలో మంచి పేరున్న ప్రజాప్రతినిదులు, సెలబ్రెటిలతో సెల్ఫీ ఫోటోలు దిగి, సోషల్ మీడియాలో పోస్టులు చేయడంతో పాటు వాటిని వినియోగించుకొని కొంతమంది మోసాలకు పాల్పడుతుండటంతో వారి ప్రతిష్టకు భంగం కలుగుతుంది.అంతే కాకుండా కొంతమంది నకిలీలు,మోసాగాళ్లు చేసే పనుల కారణంగా ప్రజాప్రతినిదులు,సెలబ్రెటిలు అప్రతిష్ట పాలవుతున్నారు.

**సిబిఐ నోటిసులపై స్పందించిన మంత్రి గంగుల**

సిబిఐ అధికారులు ఇచ్చిన నోటిసులపై మంత్రి గంగుల కమలాకర్ స్పందించారు.శ్రీనివాస్ అనే వ్యక్తి ఒక గెట్ టూ గెదర్ పార్టీలో సిబిఐ అధికారినని పరిచయం చేసుకున్నాడని వివరించారు.ఈ విషయంపై వివరాలు తెలుసుకునేందుకు కరీంనగర్‌లోని తన నివాసానికి సిబిఐ అధికారులు వచ్చి నోటిసులు ఇచ్చినట్లు తెలిపారు.వేరే ఏ ఇతర కారణాలతో సిబిఐ అధికారులు రాలేదని స్పష్టం చేశారు.ఢిల్లీ వెళ్ళి సిబిఐ అధికారులకు ఏం జరిగిందో చెప్తానని పేర్కొన్నారు.

## నయా ట్రెండ్‌కు తెరలేపిన ఉపఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి...**

అయితే ఇదే ట్రెండ్ కొనసాగుతే రాబోయో ఎలక్షన్‌లో గెలవాలంటే ఒక్కో నియోజకవర్గంలో దాదాపు రెండు వందల కోట్ల రూపాయల ఖర్చు చేయాల్సి వస్తుందేమో అన్న అనుమానలు సైతం రేకెత్తుతున్నాయి.ఒకప్పుడు ఎలక్షన్స్‌లో పోటి చేసి గెలవాలంటే మంచి పేరు,కుటుంబ రాజకీయ నేపథ్యం ఉంటే సరిపోయోది.కాని ప్రస్తుత పరిస్థితుల్లో అవేమి పనిచేసేలా కనిపించడం లేదు.రాజ్యాంగం అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించింది.కాని ఆ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాల్సిన ఓటర్లే,నాయకులు ఇచ్చే నోట్ల కట్టలు తీసుకొని ఓట్లు వేస్తుండడం గమనార్హం.ఎన్నికల్లో పోటిచేసే నాయకులు గెలుపె లక్ష్యంగా పనిచేస్తూ ఏ విధంగానైన అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఆశతో ఎన్నికల నియమవళి,నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.మరోవైపు ఓటర్లు సైతం అదే తరహాలో వ్యవహరిస్తుండడం విస్తూ గొలిపే విషయం.రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా హుజారాబాద్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాజీనామా చేసి,వేరే పార్టీ నుంచి పోటి చేయడంతో ఉప ఎన్నికలు ఎంత కాస్లీ అయ్యాయో స్పష్టంగా కనిపించింది.ఆ తర్వాత ఇటివలే జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు,వస్తువులు ఇస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునెందుకు రాజకీయ పార్టీలు ఏ తరహాలో వెంపర్లాడయో దేశం మొత్తం చూసిందనే చెప్పుకోవచ్చు.రాష్ట్రంలో జరిగిన రెండు ఉప ఎన్నికల ఫలితాలు ఏవిధంగా ఉన్నప్పటికి అక్కడ గెలుపుకోసం రాజకీయ పార్టీలు అవలంభించిన తీరే పలు విమర్శలకు తావిస్తుంది.ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు చాలా కాస్లీ అయ్యేలా కనిపిస్తున్నాయి.ఇప్పటికైన రాజకీయ నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే తీరు మారకపోతే ప్రజా సంక్షేమం కుంటుపడుతుందనే చెప్పుకోవచ్చు.ప్రస్తుతం ఎన్నికల్లో పోటి చేసే నాయకుల్లో మార్పు రావాల లేకపోతే ఓటు వేసే ఓటర్లలో మార్పు రావాల అనే ప్రశ్న తలెత్తుతే ఇద్దరిలో మార్పు రావాలని రాజాకీయ విశ్లేషకులు సైతం చెబుతున్నారు.రాబోయే సాధరణ ఎన్నికల్లో ఎటువంటి మార్పులు జరుగుతాయే ఇక వేచిచూడాల్సిందే మరి.

## కాంగ్రెస్,బిజెపి పాలనలో రైతులు మోసపోయారు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్బంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు,కాంగ్రెస్,బిజెపి పాలనలో పంటలు పండించడానికి సాగునీరు లేక,ఎడారిగా మారిందని,రైతులు పండించిన పంటను కూడా దలార్ల చేతుల్లో అమ్మి మోసపోయే వాళ్లని తెలంగాణ రాష్ట్ర వచ్చిన తర్వాత రైతులు మోసపోకుండా మార్కెట్ కమిటీలను నియమించి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర అవతరణ తర్వాత సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఆకుపచ్చ తెలంగాణగా మార్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రైతాంగంలో అనేక మార్పులు తీసుకువచ్చి,రైతుబంధు,రైతుభీమా పథకాలను అందిస్తూ రైతును రాజుగా చేసి దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని తెలిపారు.సిఎం కెసిఆర్ దూర దృష్టితో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి నీటి కష్టాలను తీర్చారన్నారు.విధ్యుత్ విషయంలో కూడా అద్భుతమైన ప్రగతిని,తెలంగాణ రాష్ట్రం సాధించిందని మంత్రి గుర్తు చేశారు.తర్వాత నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్లు వైస్ చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మమ్ములను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా,వైస్ చైర్మన్‌గా,డైరెకర్లుగా నియమించినందుకు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అన్ని విధాలుగా తోడ్పడుతూ రైతులను రాజులుగా చేయడంతో మా వంతు పాత్ర పోషిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,ఎంపిపి శంకరయ్య,జడ్పిటిసి జలేందర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్ డా.రాజసుమన్‌రావు,మాధవరావు,మాజీ ఏఎంసి చైర్మన్ లింగారెడ్డి,వైస్ చైర్మన్ గంగాధర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శి తిరుపతి,సర్పంచులు ఎంపిటిసీలు,నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**

జిల్లాలోని సంక్రాంతికి ముందే మున ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను అదేశించారు. బుధవారం మన ఊరు మనబడి కార్యక్రమాల పనుల పురోగతిపై మండలం వారిగా సమిక్ష సమావేశం నిర్వహించారు.ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వారం క్షేత్ర స్థాయిలో మన ఊరు మనబడి కార్యక్రమాలపై ఎంపిడివోలు పరిశీలించాలని అదేశించారు.సివిల్ వర్కలతో పాటు పనులను ఏకకాలంలో పూర్తి చేయాలన్నారు. పనులను త్వరిగతిన పూర్తి అయ్యేల చూడలన్నారు.మార్చి తర్వాత మన ఊరు మన బడి కార్యక్రమం పేజ్ 2 ప్రారంభం అవుతుందన్నారు.ఎంపడివోలు కిచెన్ షెడ్‌లో వంట చేసేటప్పుడు పోగ సులభంగా వెళ్లేందుకు పెద్ద గ్రిల్ పెట్టాలని అదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జడ్పిసిఈవో గౌతంరెడ్డి, జిల్లా విద్యాధికారి రాధకిషన్, డిపివో రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, విరూపాక్ష, అమరేందర్ రెడ్డి, కిషన్ రావు, ఎంపిడివోలు పాల్గొన్నారు.



## వృక్షజాతుల రక్షణలో సింగరేణి

**రామగిరి, ప్రభాతవార్త:**

ఇందులో లక్షల్లో మొక్కలను పెంచి వాటిని ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమంతో పాటుగా వేల సంఖ్యలో మొక్కలను నాటడంతో పాటు పరిసరా ప్రాంతాల్లోకి లక్షల్లో మొక్కలను పంపిణీ చేస్తున్నారు. కాగా ఆయా ప్రదేశాల్లో నాటిని మొక్కలు వృక్షాలుగా ఎదిగి పక్షులకు, తుమ్మెదలకు ఆవాసాలుగా మారడంతో పాటు వాటి పరపరాగ సంపర్కంలో తోడ్పడి పర్యావరణ సమతుల్యత మరియు బయోడైవర్సిటీ పెంపొందిచడంలో తోడ్పడుతున్నాయి. అంతే కాకుండా ప్రత్యేకమైన అరుదుగా కనింపిచే వివిధ మొక్కలు బాటసారులను, పలువరు చూపరులతో పాటు ప్రకృతి ప్రేమికులను, ఆకట్టుకుంటూ బయోడైవర్సిటీకీ మూలాలుగా, పురాతన వృక్షాజాతుల రక్షణలో సింగరేణి వనాలు వికసిస్తున్నాయి.

**విదేశీ మొక్కలకు పెంపకంలోనూ సింగరేణి...:**

సింగరేణి బొగ్గు ఉత్పత్తితో దేశంకు వెలుగులు ఇవ్వడంలో మొదటి స్థానం కాదు. అంతరించిపోతున్న అరుదైన అడవి జాతుల మొక్కలతో పాటు ప్రస్తుత కాలంలో అరుదుగా దొరికే వివిధ మొక్కలను పెంచడమే లక్ష్యంగా రాబోయ్యే భావితరాల భవిష్యత్తుకు స్వచ్ఛమైన గాలిని అందిచడంలో మొదటి వరుసలో ఉండాలనే సింగరేణి సకల్పంతో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3లోని ఫారెస్టు విభాగం డిజీయం బానోత్తు కర్ణ నాయక్, ఏరియా జీయం తన్నీరు వెంకటేశ్వర్‌రావు పోద్బలంతో ఏరియాలో ఇప్పట్టికే ఉన్న నర్సరీల్లో ఏటా లక్షల్లో మొక్కలను పెంచుతున్నారు. అంతే కాకుండా సౌత్‌అమెరికాలోని ఉండే బూరుగు జాతీకి చెందిన కొరిషియా స్పెసియోసా అనే పూల చెట్టు పెంచడంతో పాటు దాని (ప్రవర్ధనం) ద్వారా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టి సక్సెస్ వైపు పరుగెడుతున్నారు. వాటిని తదితర పాత్రాల్లో విస్తరించి ఆహ్లాదకరమైనా వాతావరణాన్ని పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ముఖ్య భూమిక పోషించడంకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

**ఆకర్షణీయంగా ఆకులు లేని పూల మొక్కల పెంపకంలోనూ..:**

దేశంకానీ దేశం ఊరు కానీ ఊరు సౌత్‌అమెరికాలో పెరిగే పూల చెట్టు పూలు పూసే సమయంలో ఆకులన్ని నేలరాలి కేవలం పూలు పూస్తూ ఉంటుంది. అక్టోబర్ నుంచి వరుసగా నాలుగు నెలల పాటు ఆ చెట్టు. ఈ చెట్టు పేరు కొరిషియా స్పెసియోసాగా (సేల్టర్ ట్రీ, సిబ్బా స్పీసియొజా) పిలుస్తారని తెలుస్తోంది. ఈ చెట్టును సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ కనిపించదు. కేవలం ఆర్జీ3 ఏరియాలోని సంబంధిత ఫారెస్టు విభాగంలోని డిజియం బానోత్ కర్ణ నాయక్ ప్రత్యేక చొరవతో ఈ మొక్క పెంపకంను శ్రీకారం చుట్టారు. అంతేకాదు ఈ చెట్టు సంవత్సరంలో అక్టోబర్ నుంచి నాలుగు నెలల పాటు ఆకులు లేకుండా పూలతోనే ఉడటంతో పాటు ఆకర్షనీయంగా ఆకట్టుకుంటుంది.

**అంతరించే అడవి తల్లిని కాపాడటమే లక్ష్యం...ఫారెస్టు డిజీయం బానోతు కర్ణ నాయక్**

తమ సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తిలోనే మొదటి స్థానంకు పరిమితం కావద్దని తమ వంతుగా దేశా సేవలో దుసుకుపోతూ పత్యక్షంగా వేల, పరోక్షంగా లక్షల్లో కుటుంబాలకు ఉపాధిని కల్పిస్తోంది సంస్థ. అదే విధంగా రాబోయ్యే భావితరాల భవిష్యత్తుకు స్వచ్ఛమైన వాతావరణం అందిచడంలో కూడా మొదటి వరుసలో ఉండాలనే సంస్థ సీఎండి, డైరెక్టర్ల, స్థానిక జీయం సూచలనతో నిరంతరంగా కృషి చేస్తున్నాం, అందులో భాగంగానే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ పరిధిలో గల నర్సరీలను ఏర్పాటు చేసి ఏటేటా లక్షల్లో మొక్కలను పెంచుతున్నాం, ఇప్పట్టి నర్సరీలో సూమారుగా 6లక్షలపై మొక్కలు నిల్వ వున్నవని, వాటిని ప్రత్యేక ప్రణాళికలతో నాటుతూ వృక్షాలుగా తీర్చిద్దిడంలో కీలకంగా పని చేస్తున్నాం. అంతే కాదు సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే కాదు పర్యవరణంను కాపాడటంలో ప్రథమమని నిరుపించుకోవడంలో భాగంగా వివిధ అభివృద్ధిలో భాగంగా కోల్పోయిన చెట్లతో పాటు అడవితల్లిని రక్షించడమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందని ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్టు డిజీయం బానోతు కర్ణ నాయక్ తెలిపారు.



# గ్రామస్థులంతా కులమతాలు పాటించకుండా కలిసిమెలిసి ఉండాలి

## ఎంపిపి కొత్త వినీత, జడ్పీటీసీ గీకురు రవీందర్

చిగురుమామిడి, ప్రభాతవార్త

కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల 30వ తేదీన నిర్వహించే పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా సివిల్ రైట్స్‌డే ను చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో బుధవారం రోజున నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు మాట్లాడుతూ గ్రామస్థులంతా గ్రామంలో కలిసి మెలిసి ఉండాలని, పౌరహక్కుల గురించి ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకోవాలని, అంటరానితనాన్ని ఎవరైనా పాటించినట్లు తెలిస్తే వారిపై చట్టపర చర్యలు తప్పవని అన్నారు.



అంబేద్కర్ భవనానికి కావల్సిన సౌకర్యాలను పూర్తి చేస్తామని ఎంపిపి హామీ ఇచ్చారు. తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎస్సై దాస సుధాకర్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులను గ్రామస్థులే ఐక్యంగా ఉండి కంట్రోల్ చేసుకోవాలని, ప్రభుత్వ భూములపై నిబంధనల ప్రకారం రెవెన్యు పరిశీలన చేయిస్తామని అన్నారు. అనంతరం గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చెప్యాల మమత, శ్రీనివాస్‌ల కుమారుడు చెప్యాల మధు కిషోర్ అంతర్జాతీయ స్థాయి జంపు రోప్ విభాగంలో 8వ స్థానంలో నిలిచి, ఉల్లంపల్లి గ్రామానికి పేరు తెచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి పూలమాల శాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెప్యాల మమత, ఎంపిడీఓ ఎం నర్సయ్య, మెడికల్ ఆఫీసర్ డా: నాగశేఖర్, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, ఆర్ఐ శైలజ, అంబేద్కర్ సంఘ నాయకులు జేరుపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రెండు ఆటోలు ఢీకోని ముగ్గురికి తీవ్రగాయాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం బిట్టుపల్లి శివారులో బుధవారం తెల్లవారుజామున రెండు ఆటోలు ఢీకొనగా ముగ్గురికి తీవ్రంగా గాయాలైయ్యాయి. వ్యవసాయ పనుల నిమిత్తం ఖమ్మంపల్లి నుండి బిట్టుపల్లికి ఆటోలో వస్తుండగా వెనుకనుండి మరొక ఆటో ఢీకొనటంతో ముగ్గురు మహిళలకు తీవ్రంగా గాయాలు కాగా వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి రెండవ ఎస్సై రాణివర్మ చేరుకుని కేసు నమోదుచేసి దర్యప్తు చేస్తున్నారు.

## కౌన్సిల్ ఫోరం చైర్మెన్ తండ్రిని పరమార్శించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ చొప్పదండి ఆరవ వార్డు సభ్యులు వడ్లూరి గంగరాజు తండ్రి వడ్లూరి మల్లయ్యను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కరీంనగర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పరమార్శించారు. ఈ మేరకు ఆయన తీవ్ర ఆనారోగ్యంతో కరీంనగర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్నితెల్సుకున్న ఎమ్మెల్యే హాస్పిటల్‌ను సందర్శించి పరమార్శించారు. వైద్యులను సంప్రదించి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు మాజీ ఎంపిపి తౌటు మురళి, రామడుగు మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, గడ్డం హరికృష్ణ, రమేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదు

పెగడపల్లి- ప్రభాతవార్త :



పౌరు లందరు సమానులే అంటరానితనం ఉండరాదని తహసీల్ధార్ క్రిష్ణచైతన్య అన్నారు. మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో అధి కారులు బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్ధార్ మాట్లాడుతూ కుల మత బేధాలు, అంటరానితనం ఉండరాదని, కుల మతాలకతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. అందరు సమానులే అని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిని సత్తెమ్మ, ఎంపిటీసీ సభ్యులు కొత్తపెల్లి రవీంధర్, ఆర్ఐ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగుల రాజశేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి తుమ్మల అఖీల్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సాయిని రవీంధర్, కానిస్టేబుల్ వెంకటేశ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ కాకా జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



కాంగ్రేస్ పార్టీ కురవృద్ధులు, స్వర్గీయ మాజీ మంత్రి కాకా వెంకట్‌స్వామి జయంతిని పురస్కరించుకొని బీజేపీ నాయకుడు గజబింకార్ పవన్ ఆధ్వర్యంలో స్థానిక కాక విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మిక కర్షకులకు కాక ఎన్నో పథకాలు తీసుకువచ్చి కార్మిక లోకానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సజ్జత్, సదయ్య, సతీష్, సంపత్, నాగరాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

### - వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ
### - మృతదేహంతో హస్పటల్ ముందు ఆందోళన

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి మల్టీ స్పెషాలిటీ హస్పటల్‌లో వైద్యం వికటించి మహిళ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బుర్ర శోభ(48) అనే వివాహిత మహిళ అనారోగ్యంతో సప్తగిరి ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి గ్లాడ్ బ్లాడర్ లో రాళ్ళు వచ్చాయని ఆపరేషన్ చేసి తొలగించామని డాక్టర్లు తెలిపారు. మంగళవారం సప్తగిరి ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. బుధవారం ఆపరేషన్ చేయడానికి ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్ళి ఆపరేషన్ చేస్తున్న సమయంలో గుండె నొప్పి వచ్చిందని హన్మకొండకు తరలించాలని కుటుంబ సభ్యులకు తెలుపగా హన్మకొండకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు శవాన్ని జమ్మికుంటలోని సప్తగిరి హస్పటల్ తీసుకువచ్చి ఆందోళనకు దిగారు. సప్తగిరి ఆసుపత్రి





వైద్యుల నిర్లక్ష్యం వల్లనే వైద్యం వికటించి మృతి చెందినట్లు మృతురాలు కుటుంబ సభ్యులు మృతురాలి పెద్దకుమారుడు బుర్ర అజయ్ తెలిపారు. మృతిరాలికి భర్త మల్లిఖార్జున్ కుమారుడు అజయ్, విజయ్‌లు ఉన్నారు. మల్లిఖార్జున్ పట్టణంలోని శ్రీరామ ఫర్టిలైజర్ షాప్ నిర్వహిస్తున్నారు. జమ్మికుంట సిఐ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఆందోళన ఇంకా కొనసాగుతుంది. ఇంకా ఇప్పటి వరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులతో పాటు బంధువులు ఆసుపత్రి యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతున్నారు. అర్ధరాత్రి వరకు చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి.

## టేకుర్తిలో సివిల్‌రైట్స్‌డే

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో బుధవారం సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గిఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.మాధవితో పాటు గిరిధవర్ రవి, గ్రామ సర్పంచ్ , పంచాయితీ సెక్రటరీ,ఆశ వర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డే ఘనంగా నిర్వాహణకు ఏర్పాట్లు

### అధ్యక్షులు ఎల్ల గంగరాజం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఈ నెల 17న పెన్షనర్స్ డే పురస్కరించుకొని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎల్ల గంగరాజం అన్నారు.బుధవారం స్థానిక సంఘ భవనంలో పెన్షనర్స్‌డేను పురస్కరించుకొని కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ల గంగరాజం మాట్లాడుతూ పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించుకుందామని అందుకు కార్యవర్గ సభ్యుల సహకారం అవసరమని కోరారు.అలాగే ప్రభుత్వం నుంచి పెన్షనర్స్‌కు బకాయి ఉన్న మూడు డిఏలపై నివేధించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఏటా పెన్షనర్లు ప్రభుత్వానికి సమర్పించే లైఫ్ సర్టిఫికేట్ సమకూర్చే అవకాశం పెన్షనర్స్ భవనంలోనే ఏర్పాటు చేస్తున్న విషయంపై ప్రచారం చేయాల్సిన అవసరం ఇంకా ఉందన్నారు.70 ఏండ్లు దాటిన సంఘ సభ్యులను ఈ సారి ఘనంగా సన్మానించుకోందామని గంగరాజం పిలుపునిచ్చారు.ఈ సన్మానానికి అర్హులైన పెన్షనర్స్ తమ ఐడి కార్డు జిరాక్స్ 2 ఫోటోలను ఈనెల 10వ తేదిలోగా అందించాలని గంగరాజం కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కరభూజా రవీంధర్,గంగాధర్,మురళీకృష్ణ,మల్లికార్జున్‌తో పాటు పలువురు ఉన్నారు.



# రైతులతో రాజకీయాలు సరికాదు

**- కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్**

**- గోదావరిఖనిలో కాంగ్రెస్ నిరసన దీక్ష**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రైతును గోస పెడితే పుట్టగతులుండవని, రైతులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు చేయడం సరికాదని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ అన్నారు. టిపిసిసి పిలుపు మేరకు రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్షను బుధవారం నిర్వహించారు. దీక్షకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రారంభించి మాట్లాడారు. గడిచిన 8 సంవత్సరాల నుంచి రైతులు రుణ మాఫీ కోసం ఎదరు చూసి బ్యాంకులలో రినివల్ చేయక బ్యాంక్ ఖాతాలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి వారి ఆస్తులు జప్తు చేసే పరిస్థితులు వచ్చాయని అన్నారు. దీంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని తెలిపారు. ధరణి పోర్టల్ వల్ల రైతులకు అనేక సమస్యలను ఎదురవుతున్నాయని, ఈ క్రమంలో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. గిట్టుబాటు ధరలు చెల్లించక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు బుదర జల్లుకుంటూ రైతులను అయోమయానికి గురి చేయడం సరికాదని అన్నారు. పోడు భూముల సమస్యలను పరిష్క రించకపోతే అధికారులపై ప్రజలు దాడులకు దిగుతున్నారని అన్నారు. ఇకనైనా రైతు సమస్యలపై ప్రభుత్వాలు కళ్లు తెరిచి స్పందించాలని, లేకపోతే రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు ఎం.రవికుమార్, మహంకాళి స్వామి, ఎండి. ముస్తాఫా, కొలిపాక సుజాత, పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్, నగునూరి సుమలత రాజు, సనా ఫక్రుద్దీన్, ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, గట్ల రమేష్, రవి యాదవ్, చంద్రమౌళి, కుమరాస్వామి, మురళీ, విజయ్ గౌడ్ తదితరులున్నారు.

# ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి

**-జిల్లా కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

*మానకొండూర్, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ధరణిపోర్ల్ ద్వారా ప్రజలను అనేక ఇబ్బందులకు గురుచేస్తుందని వెంటనే రద్దు చేయాలని జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మానకొండూర్ నియోజవర్గ కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై టీపీసీసీ రాష్ట్ర పిలుపు మేరకు రైతాంగ సమస్యలపై మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యనారాయణ పాల్గొని మాట్లాడతూా కేసీఆర్ ప్రభుత్వం 2018లో రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ముఖ్యంత్రి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను మార్చిలో జరుగనున్న చిట్టచివరి అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలన్నారు. ఇటీవల జరిగిన ఫారెస్టు అధికారి గుత్తి కోయలు గిరిజనులు హత్య చేసిన హత్య కాదని, ముమ్మాటికి ప్రభుత్వం హత్యే అని పోడు భూముల సమస్య పరిష్కరించక పోవడం వల్ల ఇటువంటి సంఘటనలు చోటుచేసు కుంటాయా న్నారు. పకృతి వైపరిత్యాల వల్ల రైతులకు అనేక రకాల పంటలు నష్టం చేకూరితే ప్రభుత్వం నష్టపరిహారం నేటివరకు అందించ లేదని, కనీసం పంట నష్ట వివరాలు ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ని రైతాంగ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి ధరణి పోర్టల్‌తో పాటటు పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల కాంగ్రేస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన నిరసన చేపడతామని హెచ్చరించారు. అనంతరం కాంగ్రేస్ నాయకులుతో కలిసి డాక్టర్ సత్యనారాయణ మండల తహసీల్దార్ లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, మండల నాయకులు గసిగంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, ముక్కెర సతీష్, సత్యనారాయణ, చారి, ఎస్ఎల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్లో జగిత్యాల జిల్లాకు ప్రాధాన్యత

**ముక్రంతో పాటు మరో నలుగురికి చోటు**

*జగిత్యాల,ప్రభాతవార్త :*



యాదగిరి గుట్టలో ఇటీవలే జరిగిన మూడవ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్‌కు జగిత్యాల జిల్లా నుంచి ఐదుగురిని ఎంపిక చేసినట్లు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం తెలిపారు.రాష్ట్ర కార్యవర్గంలో జగిత్యాల జిల్లా నుంచి ఏఐటియుసికి చెందిన ఎండి ముక్రం,సుతారి రాములు, ఎండి ఉస్మాన్, సాయిశ్వరి (అంగన్వాడీ)కొక్కుల శాంత(బిడి కార్మిక సంఘం)లను ఎంపిక చేశారని ముక్రం పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన ఐదుగురిని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్,రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్,విఎస్ భోస్‌లు అభినందించారని ముక్రం తెలిపారు.

## ఆయిల్‌ఫామ్‌లపై రైతులకు అవగాహన

*మేడిపల్లి, ప్రభాతవార్త*

మండలంలోని రాఘోజీపేట్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట, డ్రమ్ సీడర్‌పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పండించే పంటకు కోతుల బెడద తీవ్రంగా ఉందని, ఇందుకోసం ప్రత్యామ్నయంగా ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వం ఆయిల్‌సాగుకు రైతులకు పెద్ద ఎత్తున సబ్సిడీతో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలసానిలహారిక, రైతు బంద్ కోఆర్డినేటర్ లక్ష్మీరాజం, వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన భవనాన్ని నిర్మించాలని,అదేవిధంగా హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని బుధవారం బిసి హాస్టల్ ఇంచార్జికి వినతి పత్రం అందించారు.అమ్మాయిల హాస్టల్ ఒకటే బిసి హాస్టల్ ఉండడం వలన అమ్మాయిలకి చాలా ఇబ్బంది అవుతుందని జిల్లా కన్వీనర్ మనీషా తెలియజేశారు.అదేవిధంగా ఒకే హాస్టల్లో 200 మంది ఉండడం వల్ల వాష్రూమ్స్ కూడా ఇబ్బంది అవుతుందని పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు.అదే విధంగా అమ్మాయిలకు నూతన భవనాన్ని కేటాయించాలని మంచి వసతిని కల్పించాలని ఆమె తెలియజేశారు.వారికి చలికాలంలో బెడ్‌షీట్స్ అందించాలని తెలియజేశారు.అదే విధంగా హాస్టల్లో మోనూ ప్రకారం భోజనాన్ని పెట్టారని వారిక తాగడానికి ప్యూరిఫైయర్ వాటర్ పెట్టించాలని డిమాండ్ చేశారు.మెస్ చార్జీలు పెంచాలని అదేవిధంగా హాస్టల్‌కి ఒక రోజు వెళ్లి హాస్టల్ సందర్శన చేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు రచన,వనిత, దివ్య,గౌతమి,రమ్య,హర్షిత,తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## ఎన్ని హింసాత్మక ఘటనలు జరిగాయో ఎమ్మెల్యే వివరించాలి

**- బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

*చొప్పదండి ప్రభాతవార్త:*



ఎంపి బండి సంజయ్‌కుమార్ యాత్రతో హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొనడం హస్యాస్పదమని సత్యదూరం అని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎంపిటిసి ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డిఖండించారు. కరీంనగర్ ఎంపి బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌కుమార్ నాలుగు విడుతలుగా వేలాది కిలోమీటర్ల పాదయాత్ర జరిపితే ఎక్కడా చీమక్కుడా ఇబ్బంది కలుగలేదని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా యాత్రలో పాల్గొంటూ తమ సమస్యలు ప్రస్తావించాలని కోరారని ఆయన అన్నారు. బండి సంజయ్‌కుమార్ బైంసాలో పాదయాత్ర సభలు జరిపితే అక్కడ హిందువులపై జరిగిన ఆకృత్యాలు హిందూ యువకులపై పెట్టిన అక్రమ కేసులు బయటకువచ్చి ప్రజలు తమపై తిరగబడతారని ఏంఐఎంతో ఓటు బ్యాంకు కోసం మిలాకట్ అయి మజ్లిస్‌కు బేసుగా తయారు చేస్తూ అసలైన నిందుతులను ట్రెస్ చేయకుండా హిందువులపై కేసులు పెట్టడం వంటి ప్రభుత్వ ఆకృత్యాలు బయటకు వస్తాయనే శాంతి భద్రతల పేరుతో అడ్డుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. తెరాస నాయకులు రాజరిక పాలనలో ఉన్నామనే బ్రమలో ప్రతిపక్ష నేతలపై పోలీస్ లతో దాడులకు పాల్పడుతున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాలను విమర్శించడం ప్రజా సమస్యల నుంచి దృష్టిమళ్లించేందుకేనని ఆయన ఆరోపించారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిదిలోని రుక్మాపూర్ గ్రామంలో రెవెన్యూశాఖ ఆద్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అద్యక్షులు ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అథితిగా హజరై మాట్లాడుతూ ప్రభుత్వం పౌరహక్కులదినోత్సవం జరపడంలో ముఖ్య ఉద్దేశం దళితులు బలహీనవర్గాలు తమ హక్కులను తెల్సుకుని అభ్యున్నతికి పాల్పడడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజలందరు ఒకరినొకరు గౌరవించుకుని సమానత్వంతో ముందుకు సాగాలని దళితులపై అణగారిన వర్గాలపై దౌర్జన్యాలు హక్కులుతెల్సుకున్నప్పుడే తగ్గుతాయని వారికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు తెలుసుకున్నప్పుడు వాటిని వారు లబ్ది పొంది, మంచి అభ్యున్నతికి పాటు పడిన వారవుతారని తెలిపారు. అప్పుడే సమాజం వివక్షకు గురికాదని అందరు అన్నదమ్ముల వలే కలిసిమెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ఆర్ఐ త్రిపాల్ సింగ్, ఏఎస్ఐ రాజయ్య, ఆశవర్కర్లు అంగన్‌వాడి సిబ్బంది, అంబేద్కర్ సంఘ నాయకులు, దళిత సంఘాలు, ప్రజలు పాల్గోన్నారు.

## నూతన కమిటీ నియామకం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

పట్టణంలోని కళాశాల వాకర్స్ అండ్ వాలీబాల్ ప్లేయర్స్ అసోసియేషన్ నూతన కమిటీని అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షులుగా గుంటుక విజయ్‌కుమార్, కార్యదర్శి అబ్దుల్ రషీద్ ,కోశాధికారిగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా మురళి, రాజు, ప్రవీణ్, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా విజయ్, నసీర్, గౌరవసలహాదారులుగా శ్రీనివాస్, వెంకటేష్, చాంద్, రాజ్‌కిషన్, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా పుప్పాల నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సర్దార్, మినాజ్, శరత్‌చంద్ర, రాజు, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## సైన్స్‌ఫేర్‌ను విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో నిర్వహించే జవహర్ నెహ్రూ సైన్స్ ఫేర్‌ను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. ఈ మేరకు సైనిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 3 నుండి 5 వరకు సైన్స్ ఫేర్‌ను నిర్వహిస్తున్నారని అన్ని ప్రభుత్వపాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు పాల్గొనితమ ప్రదర్శనను ప్రదర్శించాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, నాయకులు దండెక్రిష్ణ, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడూరి శ్రీనివాస్, షఫిక్‌రహ్మాన్‌పాషా, దామెర విద్యాసాగర్ రెడ్డి, లింగంపల్లి లావణ్య, వెల్మ నాగిరెడ్డి, గుంట రవి, బందారపు అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్‌రూమ్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**- మండల తహసీల్దార్ అంబటి రజిత**

*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి మున్సిపాలిటి పరిదిలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్‌లకు అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మండల తహసీల్దార్ అంబటి రజిత తెలిపారు. ఈ మేరకు పట్టణంలో 169 డబుల్‌బెడ్‌రూమ్‌లు నిర్మించనున్నారని ఆర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలి పారు. భూపాలపట్నం గ్రామం నుండి 12, చొప్పదండి నుండి 76, గుమ్లాపూర్ నుండి 13, కాట్నపల్లి 12, సాంబయ్యపల్లి 4, కొనేరుపల్లి 2, రుక్మాపూర్ 15, కొలిమికుంట 7, చాకుంట 12, వెదురగట్ట 16 చొప్పున డబుల్‌బెడ్‌రూమ్‌లు కేటాయించబడినాయని అన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు డిసెంబర్ 5లోగా దరఖాస్తులను మండల తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. డిసెంబర్ 6 నుండి 12 వరకు మున్సిపల్ కమీషనర్ ఎంపిడిఒ, ఎంపిఒలతో తహసీల్దార్ దరఖాస్తుల పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగంచుకోవాలని సూచించారు.

## ఉద్యోగం అన్నాక పదవీ విరమణ ఖాయం

**- సింగరేణి ఆర్జీ I జిఎం కల్వల నారాయణ**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ఉద్యోగంలో అన్నాక ఒక పదవీ విరమణ ఖాయమని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని పలు విభాగాల్లో పని చేసిన వెంకట క్రిష్ణవేణి, తాజోద్దీన్, జవ్వాది పద్మిని పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా బుధవారం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా జిఎం కల్వల నారాయణ హాజరై వారిని ఘనంగా సన్మానించారు. వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు ప్రవీణ్, సిహెచ్ .లక్ష్మినారాయణ, ప్రభాకర్, రామక్రిష్ణ, రాజం, ఆంజనేయులు, సలీం, బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, నరేన్ చక్రవర్తి, దేవాచారి తదితరులున్నారు.

# పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యం

**పట్టణ శివారు ప్రాంతాలలో అభివృద్ధికే కృషి**

**పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత**

**నూతన మాస్టర్ ప్లాన్ త్వరలో అమలు**

**ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు**

**జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



పట్టణాభివృద్ధి ప్రథమ లక్ష్యంగా పనిచేస్తున్నామని,పట్టణ శివారు ప్రాంతాలలో అభివృద్ధికై కృషి చేస్తున్నామని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ అధ్యక్షతన బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మంద మకరంద్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో గతంలో కంటే ఇప్పుడు చాలా అభివృద్ధి చేసుకున్నామని ఇంకా జగిత్యాల పట్టణంలో ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్, రోటరి పార్కు,తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, తెలంగాణ అమరవీరుల స్థూపం, ఆధునాతన వైకుంట దామాలు,పట్టణ గ్రీన్ కవర్, ఎఫ్‌ఎస టిపిలు అభివృద్ధి చేసుకుంటున్నామని, బయోమైనింగ్, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు,పట్టణ ప్రజల సౌకర్యం నిమిత్తం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే రాబోవు భవిష్యత్ అవసరాలను దృష్టిలో వుంచుకొని నూతన మాస్టర్ ప్లాన్‌ను త్వరలోనే అమలు పరుచుటకు చర్యలు తీసు కుంటామని తెలిపారు.చైర్‌పర్సన్ మాట్లాడుతూ సమావేశానాకి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని అలాగే (25) ఎజెండా అంశములను ముఖ్యంగా పట్టణంలో ధరూర్ నుండి మంచినీళ్ల బావి వరకు సెంట్రల్ మీడియన్ స్తంభాలకు ఎల్‌ఈడి స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటుకు రూ.20 లక్షలు,పట్టణంలోని అన్ని వార్డులల్లో పొడి,తడి ప్రమాదకర వ్యర్థాల కోసము మూడు డబ్బాలు సమకూర్చుట నిమిత్తం రూ.15 లక్షలు,ఎస్సీ,బిసి గ్రేవ్ యార్డుల వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయుటకు రూ.4.50 లక్షలు పట్టణ ప్రగతి నిధులతో చేపట్టుటకు,తారక రామనగర్‌లోని ఖబరస్థాన్ వద్ద హైమాస్‌లైట్లు అమర్చుటకు రూ.2.50 లక్షలతో పనులు చేపట్టుటకు కౌన్సిల్ యందు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారని తెలియజేశారు.అంతేకాకుండా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ విధులలో చేరిన తర్వాత మొట్టమొదటిసారిగా కౌన్సిల్ సమావేశమునకు వచ్చినందున వారికి కౌన్సిల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, ఇంచార్జి కమిషనర్ రాజేశ్వర్, అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్కార్ బడిలో మాయమైన పచ్చని చెట్లు

**చెట్లను కోసి అమ్ముకున్న ఎస్ఎంసి చైర్మన్....!**

**ఆదివారం దొంగ చాటుగా ఆరు చెట్ల నరికివేత**

**జిల్లా అటవీశాఖ,జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు.**

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం జడ్పి హైస్కూల్ ప్రాంగణంలో గల 6 పచ్చని చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా,కనీసం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ తీర్మాణం కూడా లేకుండా,నరికివేశారని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి బుధవారం జిల్లా అటవీశాఖ,జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.దీని వలన పాఠశాలలోని ప్రకృతి అంతరించడం, పర్యావరణం క్షీణించడం,పిల్లలకు నిలువ నీడలేకుండా పోవడం, ప్రాణవాయువైన ఆక్సిజన్ ఉత్తత్పి నిలిచిపోవడం జరుగుతోందన్నారు.ఏకంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న మూల శ్రీనివాస్‌గౌడ్ అనే వ్యక్తి గత ఆదివారం ఎవరికి చెప్పకుండా,దొంగ చాటుగా ఇట్టి చెట్లను కోయించి అమ్ముకున్నట్లుగా తెలిసిందని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు.తగు విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని,ఇలాంటి పరిస్థితులు మరెక్కడా కూడా పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

## చట్టం దృష్టిలో అందరూ సమానులే

**జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జి జితేంధర్**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*




రాజ్యాంగం ద్వారా పౌరులకు కల్పించిన చట్టం ప్రకారం అందరూ సమానులేనని అందుకు ఏ ఒక్కరు అతీతులు కారని జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జి పి.జితేంధర్ అన్నారు.చట్టాల పట్ల విద్యార్థులు అవగాహనను కలిగి ఉండాలని సూచించారు.ప్రజలకు చట్టం గురించి తెలియజేయాలని అన్నారు.బుధవారం రోజున గొల్లపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో జిల్లా లీగల్ సర్వీసు కమిటీ,కళాశాల జాతీయ సేవా పథకం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరై పౌరులుగా సమాజానికి ఉపయోగపడాలని అన్నారు.ప్రజలు అణిచివేతకు గురైతే చట్టం ద్వారా రక్షణ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోక్ అదాలత్ కమిటీ డైరెక్టర్ డా.రాజగోపాల్,కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రేమిడి మల్లారెడ్డి,కళాశాల లెక్చరర్లు వెంకటకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, బాలరాజు,తిరుపతి,రాంప్రసాద్,శ్రీనివాస్,ప్రసాద్,నాగలక్ష్మి,న్యాయవాది ప్రవీణ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్న కొడుకు పట్టించుకోవడం లేదు బిడ్డా..

**బాధపడకు అమ్మ న్యాయం చేస్తా**

**జగిత్యాల ఆర్డీవో మాధవి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



కొడుకు,కోడలు పట్టించుకోవడం లేదు...కన్నా కొడుకు కోడలు ఇంట్లో నుండి వెల్లగొట్టిండు నాకు న్యాయం చేయుబిడ్డ బాంచెన్ కాల్మొక్కుత....అంటూ ఓ వృధురాలు తన గోడును జగిత్యాల ఆర్డీవో మాధవికి తన గోడును వెల్ల బోసుకోగా బాధపడకు అమ్మ నేనున్నా న్యాయం చేస్తా అంటూ ఆర్టివో మాధవి ధైర్యం చెప్పారు.పూర్తి వివరాలకు వెళ్తే జగిత్యాల జిల్లా మల్యాల మండలం మల్యాల గ్రామానికి చెందిన వృధ్ధురాలు టేతి లలిత భర్త దేవరాజం కుమారుడు ఆదుకోవడం లేదని కలెక్టర్ కార్యాలయం మెట్లు ఎక్కింది.నా కన్న కొడుకు బీడి ఆఫీసులో అసిస్టెంట్ మెనేజర్‌గా పనిచేస్తున్నాడని నా బతుకు భారమైన బుక్కెడే బువ్వ పెట్టడం లేదని ఫిర్యాదు చేసింది.అనారోగ్యంతో బాధపడుతున్న పట్టించుకోకుండా కొడుకు ఉన్నారని ఆర్డీవో మాధవి మేడం నీ దయ నువ్వే నాకు దిక్కు అంటూ వృద్ధురాలు న్యాయం చేయాలని కోరింది.

మెటుపల్లి వార్త

# ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి, మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

## ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, రైతుల వద్ద ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడిని అరికట్టాలని కోరుట్లనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. టీపీసీసీ పిలుపు మేరకు రైతుల కోసం చేపట్టిన అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఇంచార్జ్ పెద్దెలి ప్రకాష్, జువ్వాడి నర్సింగరావులు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ పేద ప్రజలకు ముఖ్యంగా రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ ధర్నాకు పెద్ద స్పందన వచ్చిందంటే తెరాస ప్రభుత్వంపై వ్యతిరేకతను



అర్థం చేసుకో వచ్చున్నారు. తెరసాల పాలనలో రైతులు ఆగం అవుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొదలుపెట్టిన ధరణి కార్యక్రమం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మిల్లర్ల రూపంలో అధిక దోపిడికి గురౌతుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్‌రెడ్డి హయంలో రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేశారని, తెరాస ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీని రెండు పార్టీల నాయకులు తెరిపిస్తామన్నారని హామి ఇచ్చారని, ఎందుకు తెరిపించలేకపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామని, రాహుల్‌గాంధీ చెప్పిన వరంగల్ డిక్లరేషన్‌ని అమలు చేస్తామని, ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీని తెరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జలపతిరెడ్డి, పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, మల్లాపూ, ఇబ్రహీపట్నం, మెట్‌పలి్ల అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, గూడ శ్రీకాంత్‌రెడ్డి, జెట్టి లింగం, అంజిరెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, లక్ష్మారెడ్డి, సత్తమ్మమల ్లయ్య, సాయికుమార్, ప్రీణ్, వెంకటస్వామి, తిరుపతి, క్రాంతి, అమరేందర్, రాజరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ మండల విద్యాధికారిగా విడపు శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం నూతన ఇంచార్జ్ మండల విద్యాధికారిగా విడపు శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా వీణవంక మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్వాగతం పలికి సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అలాగే ప్రైవేట్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల అధ్యక్షులు మాధవ స్వామి, పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు ఐలేని కరుణాకర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్, వీణవంక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, తెలంగాణ పిఆర్‌టియు జిల్లా బాధ్యులు కేతిరి తిరుపతి రెడ్డి, ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి బాలాజీ, డిటిఎఫ్ మండల అధ్యక్షులు మ్యాకమల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నాగిరెడ్డి, రవీందర్, ఎంఈవో, ఆఫీస్ సిబ్బంది రవి, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్తలు ప్రజా సమస్యలను నిరంతరం వెలికి తీయాలి

## నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో బుధవారం రోజున బీజేపీ పార్టీ అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్, చిగురుమామిడి మండల ఇంచార్జి గుర్రాల లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి పాల్గొని మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఉన్న సమస్యలను వెలికితీసి ప్రజల ముందు ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఆసన్నమైందని, బీజేపీ పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలను నింతరం వెలికి తీయాలన్నారు. డిసెంబర్ 18వ తేదీన కరీంనగర్‌లో జరిగే ఎంపి బండి సంజయ్ చేపడుతున్న 5వ విడుత ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని, మండలంలోని ప్రతి బూతు నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి, మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోయిని వంశీకృష్ణ, కంది శంకర్, పెంథోట రాఘునాధచారి, బుద్దర్థి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారిగా విడుపు శ్రీనివాస్ మళ్ళీ బాధ్యతల స్వీకరణ

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఉమ్మడి జమ్మికుంట మండల విధ్యాధికారిగా విడుపు శ్రీనివాస్ బుధవారం మళ్ళీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో విడుపు శ్రీనివాస్ మాట్లాడుతూ... కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి జమ్మికుంట మండల విద్యాధికారిగా తిరిగి బాధ్యతలు స్వీకరిస్తున్నానని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్ళినానని తిరిగి కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంటకు రావడం జరిగిందని ఎప్పటిలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అలాగే ప్రైవేట్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన అన్నారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

## ప్రతి మండలంలో రెండు పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దాలి

## అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా కరీంనగర్ జిల్లాలోని ప్రతి మండలంలో రెండు పాఠశాలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ,ఎమ్‌పిడిఓలు,ఎమ్ఈఓలు,పేయింట్ ఎజన్సీలతో మన ఊరు మనబడి,తొలిమెట్ట బడిబాట కార్యక్రమాలపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న మన ఊరు మనబడి,తొలిమెట్టు,బడిబాట కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల పునరుద్దరణలో నాణ్యత,ప్రమాణలు పాటించాలన్నారు.జిల్లాలోని 230 పాఠశాలలో మండలానికి రెండు పాఠశాలల చొప్పున అన్ని పాఠశాలల్లో విద్యుత్,మంచినీరు,ఫర్నీచర్,డిజిటలైజేషన్ వంటి అన్ని వసతులు కల్పించి మోడల్ పాఠశాలలుగా అభివృద్ది చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి తరగతి గదిలో బ్లాక్ బోర్డులు,టాయిలేట్లు,విద్యుత్,సానీటైజేషన్,పెయింటింగ్ పనులు సక్రమంగా జరిగేలా చూడలన్నారు.బడిబాట కార్యక్రమాన్ని ప్రతి నెల ఒకటవ తేదిన నిర్వహించి బడిడు పిల్లలను బడిలో చేర్చాలని,విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలల్లో పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు,డిఆర్‌డిఓ శ్రీలత రెడ్డి,విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ విద్యార్థుకు బహుమతులు

కోరుట్ల, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని ప్రపంచ అతిపెద్ద ధ్యానమందిరం కాన్హా శాంతి వనంలో బాలికా శక్తి సంగమం కార్యక్రమం ఈ నెల 25, 26, 27వ తేదీలో జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 2వేల మంది శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మహిళా సామాజిక వేత్త, భారతీయ సత్యవాణి, రిటైర్డ్ ఐఏఎస్ చామర్తి ఉమమహేశ్వరశర్మ, స్ఫూర్తి ప్రతికా సంపాదకులు అన్నదానం వెంకటసుబ్రహ్మాణంలు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, బాలికలు తమలో దాగున్న శక్తిని బయటకు తేవాలన్నారు. దేశంలోని ప్రతి ఒక్క బాలిక విద్యావంతులుగా తయారుకావాలని అప్పుడే మనదేశం అన్ని రంగాలో ముందుకు వెళ్తుందన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో స్థానిక సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినీ కొత్త సావర్ణి, యోగాసాలలో రాష్ట్ర ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు. ప్రధానాచార్యులు నితిన్, గంగుల శ్రీదివ్య, స్పందన, జీవిత, దీపిక, మాతృమండలి సభ్యులు వనపర్తి రమ్య, కొత ్త సవిత, చందన తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల స్వయం సహాయక సంఘం ఏర్పాటు

## పాస్‌బుక్‌లు పంపిణి చేసిన అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మొట్టమొదటి సారిగా కరీంనగర్ జిల్లాలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ చాంబర్లో ట్రాన్స్‌జెండర్ స్వయం సహాయక సంఘం సభ్యులకు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మెప్మా ఆధ్వర్యంలో 6500 మహిళ సంఘలు ఉన్నాయని తెలిపారు.అయితే మొదటి సారిగా జిల్లాలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రతి నెల బ్యాంక్‌లో పొదుపు చేసి రుణాలు పొంది,సక్రమంగా చెల్లించాలన్నారు.బ్యాంక్ నుంచి ఉపాది కోసం రుణాలు తీసుకోని ఆర్థికంగా స్థిరపడలన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడి రవిందర్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి సభిత,టౌన్ మిషన్ కోఆర్డినేటర్ అనీత,ట్రాన్స్‌జెండర్ల లీడర్ ఆశ,తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు తీర్మాణం

## - నర్సింగ్ కాలేజి జంక్షన్ అభివృద్ధికి అమోదం



సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధికి కోటి లక్ష రుపాయలతో నిధులు మంజురుకు మున్సిపల్ తీర్మాణం చేయడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.బుధవారం మున్సిపల్ సాధరణ సమావేశం చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ చెడిపోయిన పరికారలను మరమత్తులకు 18లక్షల నిధులు మంజురుకు తీర్మాణం చేయడం జరిగిందన్నారు. నర్సింగ్ కాలేజి జంక్షన్ అభివృద్ధికి అర్‌డిటిపి వరంగల్ అమోదం కొరకు అమోదించడం జరిగిందన్నారు.కొండ లక్ష్మణ్ బాపూజి జంక్షన్‌కు అదనంగా 25లక్షల నిధులు మంజురుకు తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు.జంక్షన్ సందరీకరణకు 50లక్షలు కేటాయించడం జరిగింద న్నారు. 15 అంశాలను కౌన్సిల్ తీర్మాణం చేయడం జరిగింద న్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్,కోఆప్షన్ సభ్యులు, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి, నవీన్,వినయ్,ఏఈ వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.



# ఆర్‌ఎఫ్‌సిఎల్ పునర్‌ప్రారంభంలో వివేక్ పాత్ర మరువలేనిది-బీజీపీ

రామగిరి, నవంబర్30, ప్రభాతవార్త



రామగుండం ఎరువుల కార్మాగారం ఆర్‌ఎఫ్‌సిఎల్ పునర్‌ప్రారంభంలో వివేక్ (వెంకటస్వామి) పాత్ర మరువలేనిది రామగిరి బీజీపీ సీనియర్ నాయకులు మూల్మూరి శ్రీనివాస్ బధవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి (మాజీ ఎంపి) జన్మదినంను పురస్కరించుకొని సెంటీనరీ కాలనీలో కేక్ కట్‌చేసి పలువురు పేదలకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రామగుండం ఎరువుల కార్మాగారంను ప్రారంభించడంలో తన తండ్రి వెంకటస్వామి కృషి మరువలేనిదని అన్నారు. అదే విధంగా వివిధ కారణాలతో ముతపడిన రామగుండం ఎరువుల కార్మాగారంను మళ్ళీ తన తండ్రి ఆలోచన విధానంతో వివేక్ ప్రయణించి ఈ ప్రాంతం అభివృద్ధిలో భాగంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ పునర్‌ప్రారంభంలో వివేక్ పాత్ర మరువలేనిది అన్నారు. అదే విధంగా మాజీ ఎంపిగా ఆయన చేసిన అనేక సేవలను ఆయన కొనియాడారు. తోట్ల రాజు, భూమేష్, నరేష్, తదితరులున్నారు.

# 3వ మహసభలు విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :




రాజన్న సిరిసిల్ల జిల్లా 3వ మహసభలను విజయవంతం చేయాలని సిఐటియి జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు.బుధవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాసభల వాల్‌పోస్టర్‌లను సిఐటియి నాయకులు అవిష్కరించారు.ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే 3వ మహాసభలను విజయవతం చేయలని అన్నారు. కాలేజి గ్రౌండ్ నుండి భారి ర్యాలీతో లహారి పంక్షణ్ హాల్ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కార్మిక వ్యతిరేఖ 4వ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు.ప్రభత్వరంగ సంస్ధల ప్రవేటికరణను నిలిపివేయాలన్నారు.యారన్ సబ్సిడి వెంటనే కార్మికులకు అందించాలని అన్నారు.కార్మిక సమస్యలపై చర్చిండం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు మూషం రమేష్, సహాయ కార్యదర్శి మోర అజయ్, పద్మ, రాజశేఖర్,కవిత, రమేష్, చంద్రకాంత్, సంపత్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



యువకులు చదువులతో పాటు క్రీడల్లో రాణించి ముందుకు సాగాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంథనిలో క్రికెట్ క్రీడాకారులకు ఆయన క్రికెట్ కిట్‌ను పంఫిణీ చేశారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ యువకులు చిన్ననాటి నుండి క్రీడలపట్ల మక్కువ చూపాలని ఆయన అన్నారు. క్రీడలతో పాటు ఉన్నత చదువులపైన దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, భండారి ప్రసాద్, రావికంటి సతీష్,అయిలి ప్రసాద్, మంథని సత్యం, సోషల్‌మిడియా ఇంఛార్జీలు ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకనంద విద్యానికేతన్ పాఠశాలలో అర్ట్ అండ్ క్రాఫ్ట్

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



మున్సిపల్ అధ్వర్యంలో వివేకనంద విద్యానికేతన్ పాఠశాలలో అర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వెస్ట్ మెటిరియల్‌తో వివిధ కళాకృతులను తయారు చేశారు.గ్లోబల్ వార్మింగ్,వాటర్ సైకిల్, నేషనల్ ఇన్‌టిగ్రేషన్,అల్లికలు, డ్రాయింగ్, నీటివినియెగం ,పరిసరాలను కాపాడటం అంశాలపై విద్యార్దులు ప్రదర్శనలు నిర్వహించారు.అనంతరం మున్సిపల్ ఇన్విరాల్‌మెంట్ ఇంజనీర్ రఘు మాట్లాడుతూ తడి,పోడి చెత్తపై అవగాహన కల్గియిండాలని,చెత్తను రోడ్లపై వేయరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఅర్డినేటర్ ప్రశాంత్, కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్‌ఎస్ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి చెందిన పలువురు టిఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్న ఓదాల గ్రామానికి చెందిన టిఆర్‌ఎస్ నాయకులు దుబాసి సమ్మయ్య, చిన్న రాజయ్య, రాజబాబు, లింగాల శేఖర్‌తో పాలు పలువురు మాజీ సర ్పంచ్ నాగుల రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో బ్లాక్ కాం గ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్‌అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, టిపిసిసి కిసాన్ కోఆర్డీనేటర్ శశిభూషణ్‌కాచే, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీస్, మున్సిపల్‌కౌన్సిలరు ్ల పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మంథని బిసి సెల్ అధ్యక్షుడు భండారి ప్రసాద్, డివిజన్ అద్యక్షుడు గొటికార్ కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, నూకల బానయ్య, రాంరాజశేఖర్, కుడుదుల వెంకన్న, మంథని సత్యం, మద్దెల రాజయ్య, అక్బర్‌ఖాన్, కొండ రాజమ ్మ, రాజబాపు, జిల్లా సోషల్‌మీడియా ఇంఛారీ ్జ ఆరెల్లి కిరణ్‌గౌడ్, తోకల మల్లేశ్, ఎరుకల ప్రవీణ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే మహిళలకు ఆయుధం

కరీంనగర్,భగత్‌నగర్,ప్రభాతవార్త:



నిరంతర చైతన్యం,విద్య,అప్రమత్తతో మహిళలు అత్యున్నత స్థాయికి చేరుకుంటారని కరీంనగర్ జిల్లా పోలిస్ ట్రేనింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునిత మోహన్ అన్నారు.బుధవారం నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలపై అత్యాచారలు పరిష్కారాలు అనే అంశంపై ఆమె మాట్లాడారు.ఆడపిల్లలు ప్రేమ,ర్యాగింగ్ భారిన పడకుండా ఒక నిర్ధిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు.తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లుగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ,హామ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సాగర్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కుంట గంగారెడ్డికి సీయం సహాయ నిధి చెక్కు వేములవాడ ఎమె ్మల్యే రమేష్‌బాబు సహకారంతో మంజూరీ కాగా ఆ చెక్కును రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి బుధవాంర అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, మాజీ మండలాధ్యక్షుడు కల్లెడ శంకర్, గ్రామ అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, నాయకులు సంజీవ్‌రెడ్డి, గంగారెడ్డి, ప్రసాద్, సతీష్‌గౌడ్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన బోయిని కనుకమల్లయ్య గత పది రోజుల కిందట చనిపోయిన విషయాన్ని తెలుసుకొని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బుధవారం రోజున మృతుడి కుటుంబాన్ని, కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, నాయకులు చెప్యాల నారాయణరెడ్డి, గట్టు రాజయ్య, పోతురాజు మునీందర్, పచ్చిమట్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## రామగుండంను ఒకటిగా తీర్చిదిద్దేందుకు నగర పాలక సంస్థ కృషి

**- మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**

**- 10వ కౌన్సెల్ సాధారణ సమావేశం**

గోదావరిఖని, ప్రభాతవార్త.





సకల వసతులతో జీవించడానికి అనుకూలంగా ఉన్న నగరాలలో రామగుండంను ఒకటిగా తీర్చిదిద్ధడానికి నగర పాలక సంస్థ కృషి చేస్తుందని మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం 10వ సాధారణ కౌన్సెల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 200 నగరాల్లో ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ సర్వే జరుగుతుండగా, అందులో రామగుండం నగరం ఒకటని ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న ఈ సర్వే నివేదిక సహాయంతో రామగుండం నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అర్బన్ అవుట్ కమ్ ఫ్రేమ్ వర్క్స్ పేరుతో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ తరమాలో ఈ కార్యక్రమానికి కూడా ర్యాంకులు ఇస్తారని తెలిపారు. అనంతరం కౌన్సెల్ సమావేశంలో కార్పొరేటర్లు డివిజన్‌లో ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. వాటి పరిష్కారం కోసం మేయర్ హామీ ఇచ్చారు. సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి 75అంశాలు ప్రతిపాదించగా అన్నింటికి ఆమోదం తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కమీషనర్ బి.సుమన్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులున్నారు.

## పంచాయతీల ద్వారా పరిపాలన మరింత సులభతరం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

పాలకుర్తి, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు పరిపాలన మరింత సులభతరం అవుతుందని, ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడమే కాకుండా పక్కా భవనాలను నిర్మిస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి, గుడిపల్లి, పుట్నూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం ప్రారంభించారు. కొత్తపల్లి బస్టాండ్ నుంచి గ్రామ కూడలి వరకు 60లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అలాగే పుట్నూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శంకుస్థాపన చేశారు. డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా 10లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీ కార్యాలయాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. సబ్బండ వర్గాల మేలును దృష్టిలో పెట్టుకొని సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు వంటి ఎన్నో పనులు చేపడుతున్నారని అన్నారు. సర్పంచ్ రావుల శారద సాగర్, కొపు ్ర పుష్పలత రాజేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, కన్నాల ప్యాక్స్ చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి, తెరాసా మండల అధ్యక్షులు ఇంజపురి నవీన్, నాయకులు తంగెడ అనిల్ రావు, ముల్కాల కొంరయ్య, బొల్లెపల్లి విష్ణుతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, వేంనూర్ సర్పంచ్ కోల లతతోపాటు తదితరులున్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించటంలో విఫలమైన టిఆర్‌ఎస్ ప్రభుత్వం

**- ఎస్సీఎస్టీ రైతులకుభూములు పంచిన ఘనత కాంగ్రెస్‌ది**

**- ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సమస్యలు పరిష్కరించటంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విపలమైందిన ఎస్సీ ఎస్టీ రైతులకు భూములు ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం టిపిసిసి పిలుపు మేరకు మంథని ఆర్డీవో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యకమానికి ముఖ్యఅథితిగా హాజరైన శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎస్సీ ఎస్టీ రైతులకు అనేక విధాలుగా న్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదల భూమిని కాజేసేందుకు ధరణి పోర్టల్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కౌలు రైతులకు రాయితీలు కల్పించటం లేదని దీనిలో కౌలు రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో రైతులు, ప్రజలు అనేక విధాలుగా నష్టపో తున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడే వరకు భూరికార్డులు పూర్తిగా సిసిఎల్‌ఏ పరిధిలో ఉండటంతో రైతుల సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేవని ఆయన అన్నారు. తిరగి భూ రికార్డులను సిసిఎల్‌ఏ పరిధిలోకి కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన భూములను నిశేదిత జాబి తాలో నుండితొలగించి వారికి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బ్లాక్ కాం గ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, టిపిసిసి కిసాన్ కోఆర్డీనేటర్ శశిభూషణ్‌కాచే, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీస్, మున్సిపల్‌కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మంథని బిసి సెల్ అధ్యక్షుడు భండారి ప్రసాద్, డివిజన్ అద్యక్షుడు గొటికార్ కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, నూకల బానయ్య, రాంరాజశేఖర్, కుడుదుల వెంకన్న, మంథని సత్యం, మద్దెల రాజయ్య, అక్బర్‌ఖాన్, కొండ రాజమ ్మ, రాజబాపు, జిల్లా సోషల్‌మీడియా ఇంఛారీ ్జ ఆరెల్లి కిరణ్‌గౌడ్, తోకల మల్లేశ్, ఎరుకల ప్రవీణ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ పర్యవేక్షించిన రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావ్

చిగురుమామిడి, ప్రభాతవార్త



వాహనానికి అవసరమైన లీగల్ పత్రాలు కలిగి ఉండి, డ్రైవింగ్ లైసెన్స్‌తో రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడు మాత్రమే రోడ్డుపై వాహనాలను నడపాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని కరీంనగర్ రోడ్‌లో బుధవారం రోజున ముమ్మరంగా నిర్వహించిన వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఏసీపీ స్వయంగా పర్యవేక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వాహన చోదకులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై దాస సుధాకర్ అన్నారు. సరైన పత్రాలు లేని మరో నలుగురు వాహనదారులపై కూడా జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదానికి కారకులైన వారిని గుర్తించి వారిపై చట్టపర కఠిన చర్యలు తప్పవని ఏసీపీ తాంద్ర కరుణాకర్‌రావ్ హెచ్చరించారు.

## కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది: ఎమ్మెల్యే కోరుకంటి

పాలకుర్తి, ప్రభాతవార్త.



పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమించే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండలంలో పర్యటించిన ఆయన బసంత నగర్‌కు చెందిన బడుగు మహేందర్‌ను మండల తెరాసా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాసా ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతుందని, త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కూడా తెరాసానే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, ఇందుకోసం కార్యకర్తలంతా తెరాసా విజయం కోసం పని చేయాలని, కార్యకర్తలకు ఎప్పుడూ కూడా తన వంతు సహాయ, సహకారాలు, ప్రోత్సాహం ఉంటుందని ఎమ్మెల్యే చందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెరాసా అధ్యక్షులు ఇంజపురి నవీన్, ఇతర నాయకులు అనిల్ రావు, ఎర్రం స్వామి తదితరులున్నారు.

## కారోబార్ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

చిగురుమామిడి, ప్రభాతవార్త



గ్రామాపంచాయితీలలో పనిచేస్తున్న కారోబార్లకు ప్రత్యేక స్టేటస్‌తో బాటు వేతనాలు పెంచాలని, అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శిగా నియమించాలని, 51వ జీఓను సవరించాలని, గ్రామపంచాయితీ సిబ్బంది గతంలో చేసిన విధంగా ఎవరి పనులు వారే పాత పద్ధతిలో చేసే విధంగా అమలు చేయాలని కోరుతూ బుధవారం రోజున కరీంనగర్ జిల్లా కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, పంచాయితీ అధికార్లకు వినతి పత్రం అందజేసినట్లు అధ్యక్షులు మారెల్ల రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ గత మూడు నెలల కాలం నుండి జీతాలు రావడం లేదని, గ్రామపంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సేవకు తగిన వేతనం ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అజేయ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి గణేష్ వివిధ మండలాల కారోబార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



రాష్ట్ర ఉద్యోగ నియామకాలు లేక పోవడంతో చాలా మంది యువకులు నిరు ద్యో గులుగా ఉన్నారని, వారికి నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతూ భారతీయ జనతా యువ మోర్చా కోరుట్ల ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైయం జిల్లా కార్యదర్శి సాడిగె మహేష్ మాట్లాడుతూ యువకులు, నిరుద్యోగలు పోరాడి బలిదానాతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియమాకాలు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దు నిద్ర మాని నియమాకాలు చేపట్టాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చెట్‌పల్లిసాగర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రుద్ర విఘ్నేష్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, శ్రీనివాస్, శివ, సాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధుల్లో చేరని ఏఎల్‌పి నూతన మేనేజర్

## రెండు నెలలుగా ఆన్‌ఫిట్‌లోనే ప్రమోషన్ ఇంటర్వ్యూకు ఫిట్.?

*రామగిరి, నవంబర్30, ప్రభాతవార్త*

ఎస్ఆర్‌పి ఏరియాలోని 1ఇన్‌క్లైన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న తిరుపతిని రామగిరి మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకి ఆపరేషన్ మేనేజర్‌గా గత సెప్టెంబర్‌లో 6న బదిలీ చేసింది యాజమాన్యం. అప్పట్టి నుంచి ఆరోగ్యం సహకరించక (ఆనరోగ్యా కారణాలతో) తిరుపతి ఆన్‌ఫిట్‌లో ఉన్నారు. అయితే అప్పటినుంచి ఇప్పటి వరకు ఫిట్‌కాకపోవడంతో పాటు ఎస్ఆర్‌పి ఏరియాలోని 1ఇన్‌క్లైన్ మేనేజర్‌గా తిరుపతి రిలీవ్ కాలేదు.? అదే విధంగా సెంప్టెంబర్ 5వరకు అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకి మేనేజర్‌గా పని చేసిన బి.బ్రహ్మాజీ రావు తీవ్రమైన ఆనరోగ్య కారణాలతో ఆన్ఫట్‌లో ఉన్నట్లు తెలిసింది. అయినప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాలతో సంస్థ తీసుకున్న (ఉత్తర్వుల)నిర్ణయం మేరకు వేంటనే అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకి మేనేజర్‌గా విధుల్లోంచి




రిలీవై ఎస్ఆర్‌పి ఏరియాలోని 1ఇన్‌క్లైన్ మేనేజర్‌గా విధుల్లో చేరారు. అప్పటినుంచి అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకి ఆపరేషన్ మేనేజర్ లేకా, నూతనంగా ఆపరేషన్ మేనేజర్‌గా బదిలీ అయిన తిరుపతి రెండు నెలలుగా ఆన్‌ఫిట్‌లోనే ఉడటంతో ఇప్పటి వరకు విధులో చేరలేదు

### ప్రమోషన్ ఇంటర్వ్యూకి ఫిట్.?

అయితే ఎస్ఆర్‌పి ఏరియాలోని 1ఇన్‌క్లైన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న తిరుపతిని ఏల్‌పికి మేనేజర్‌గా రావడం ఇష్టంలేకనే ఆరోగ్యం సహకరించక (ఆనరోగ్యా కారణాలతో) ఆన్‌ఫిట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.? అదే విధంగా గతంలో కూడా వివిధ ఏరియాల్లోని మైన్లకు బదిలీ అయిన క్రమంలో కడా ఇదే విధంగా ఆనరోగ్య కారణాలతో ఆన్‌ఫిట్ ఫిట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవలే సంస్థ ప్రమోషన్ల కొరకు నిర్వహించిన ఇంటర్వ్యూకు ఆరోగ్యం సహకరించక (ఆనరోగ్యా కారణాలతో) ఆన్‌ఫిట్‌లో ఉన్న తిరుపతి మేనేజర్ ఫిట్ అయి ఇంటర్వ్యూకు హాజరు కావ్వడం జరిగిందని తెసులుస్తోంది.? దీంతో విధుల్లో చేరేందుకు ఫిట్ కానీ మేనేజర్ ఇంటర్వ్యూకు ఫిట్ అయి హాజరవ్వడం పట్ల, బదిలీ క్రమంలోనే ఈ ఆనరోగ్యా కారణాలు పలుమార్లు బయటపడటంతో దీంతో కార్మికులు అయ్యోమయంకు గురైతున్నారు. అదే విధంగా బదిలీలు జరిగిన క్రమంలో అధికారులకు ఒక రూల్, కార్మికులకు ఒక రూల్, అని వివిధ కార్మికుల్లోంచి కార్మిక సంఘాల నాయకుల్లోంచి పలు రకాల ప్రశ్నలు అనుమానాలు వెలువడుతున్నాయి.!

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి-జీయం టీవిరావు

*రామగిరి, నవంబర్30, ప్రభాతవార్త*

మండలంలోని మంథని జేఎన్‌టీయూలో కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి



విద్యార్థి సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వర్‌రావు బుధవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థుల సౌకర్యార్థం సంస్థలోని సిఎస్ఆర్ నిధులు రూ.5.50లక్షలతో నూతనంగా నిర్మించిన పెవిలియన్ గ్యాలరీని ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్‌తో కలిసి ఆర్జీ3 జీయం టీవి రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ కళాశాలకు సింగరేణి సంస్థ నుంచి సహాకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. అందులో భాగంగానే విద్యార్థుల సౌకర్యార్థం, కళాశాల యాజమాన్యం విన్నపంతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో సిఎస్ఆర్ నిధులు రూ.5.50లక్షలతో నూతనంగా నిర్మించడం జరిగిందన్నారు. ఈ కళాశాలలో కల్పిస్తున్న సకల సౌకర్యాలను విద్యార్థులు ద్వినియోగం చేసుకొని ఎంచుకున్న లక్ష్యాలను క్రమశిక్షణతో చేరుకొని కళాశాలకు గుర్తింపును తీసుకురావలన్నారు. అదే విధంగా ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం సింగరేణి యజామాన్యం కల్పిస్తున్న సౌకర్యాలకు కళాశాల నుంచి, విద్యార్థుల నుంచి సింగరేణి జీయంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, సివిల్ ఎస్ఈ పద్మరాజు, డివైఎస్ఈ రామకృష్ణ, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మీనారాయణ, కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు దుర్గారావు, రవి కుమార్, సింగరేణి అధికారులు డివైపిఎం కావూరి మారుతి, నాగేశ్వర్‌రావు, రాజేశం, పలువురు అధికారులు, కళాశాల విద్యార్థులున్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

### - విజేతలుగా పురుషుల్లో మహబూబ్ నగర్, మహిళల్లో నల్గొండ

*వేములవాడ, ప్రభాతవార్త :*



స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వరరావు శత జయంతి సందర్భంగా వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో నాలుగు రోజుల పాటు జరిగిన ఏడవ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పురుషుల్లో మహబూబ్‌నగర్, మహిళల్లో నల్గొండ జట్లు విజేతలుగా నిలిచాయి. వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ పోటీలు అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగాయి. బుధవారం జరిగిన ఫైనల్స్‌లో మహబూబ్ నగర్ హైదరాబాద్‌ల మధ్య హోరాహోరీగా క్రీడాకారులు తలపడ్డారు. వేల సంఖ్యలో క్రీడాకారులు, ప్రజలు పోటీలను వీక్షించారు. వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా పురుషుల్లో హైదరాబాద్, మూడో స్థానంలో నిజామాబాద్, నాలుగో స్థానంలో కరీంనగర్, మహిళల్లో రన్నర్స్‌గా రంగారెడ్డి, మూడోస్థానంలో వరంగల్, నాలుగోస్థానంలో హైదరాబాద్ జట్లు చేజిక్కించుకున్నాయి. క్రీడలను నిర్వహిస్తామని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు వేములవాడలో నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మనోహర్‌రెడ్డి, హన్మాండ్లు, టిఆర్ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవవి, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, విజయ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు, డిఎస్‌పి నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, క్రీడాకారులు, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో చేతులు కోల్పోయిన వ్యక్తికి ఆర్థికసాయం

*రాయికల్, ప్రభాతవార్త*

మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన ఇసాక్ అనే ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ విద్యుత్ ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన విషయం తెలిసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం పరామర్శించి, రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసాక్‌కు చేతులు కోల్పోవడంతో ఉపాధి కరువైందని, అధికారులు వెంటనే స్పందించి ఆర్థికసహాయంతో పాటూ ఇసాక్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

## బాలుర వసతి గృహ సందర్శన

*రామడుగు ప్రభాతవార్త:*



మండలంలోని వెదిర గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని బుధవారం బిజేపి మండల దళిత మోర్చా అద్యక్షులు చంటి జితేందర్ ఆద్వర్యంలో సందర్శించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అథితిగా బస్తి సంపర్కు అభియన్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ జాడి బాలారెడ్డి హాజరై బాలుర ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి అల్పాహారం మద్యాహ్నం రాత్రి భోజన మెను ప్రకారం వార్డెన్ ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్నానాలు చేసేందుకు బాత్రూమ్ కాలకృత్యాలు తీర్చుకొనేందుకు మరుగుదొడ్ల సౌకర్యాలు ఉన్నాయా లేదా అని విద్యార్థులకు ఆరా తీశారు. అనంతరం జాడి బాలారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదవాలని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ర్యాంకులు సాధించి మంచిపేరుతేవాలని అన్నారు. హస్టల్లో కిటికీలకు దోమతెరలు హస్టల్‌లో కిచెన్ వైపు భాగం లోతట్టుగా ఉండటం వలన చిన్న చిన్న వర్షాలకే నీళ్లు నిలుస్తాయని వెంటనే ప్రభుత్వం స్పందించి కిటికీలకు దోమతెరాలను అలాగే హస్టల్ లోపటి ఖాళీ స్థలములో వర్షపునీరు నిలువకుండా సిమెంటు కాంక్రీటు వేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వం ఖాళీలను పూర్తి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిపాక రాములు, జిల్లా దళితమోర్చా ఉపాధ్యాక్షులు కొలపురి రమేష్, కొత్తపల్లి మండల దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్, పట్టణ పశ్చిమ జోన్ ఒబిసి కార్యదర్శి చంద్రగిరి వేణు, జిల్లా ఒబిసి కార్యవర్గ సభ్యులు వెంకటేష్ గౌడ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ ఆశీర్వాదం తీసుకున్న టిఆర్ఎస్ నాయకుడు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కంది భాస్కర్‌రెడ్డి తన జన్మ దినాన్ని పురస్కరించుకుని మంత్రి కేటిఆర్‌ను హైదరాబాద్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ భాస్కర్‌కు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.

## 2023లో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

### -బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి

*మానకొండూర్, ప్రభాతవార్త :*



2023లో నియోజకవర్గంలో బీజేపీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఒకళ్యాణ మండపంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నాగరాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ నియంతృత్వ పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతూ మందుకెళ్ళాలి. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గ కేంద్రానికి చేసిందేమి లేదని వెంటనే రోడ్లు అభివృద్ధి చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అప్పాని తిరుపతి, రావుల శంకరచారి, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, మొగిలి శ్రీనివాస్, సిరిసిల్ల చంద్రయ్య, మండల నాయకులు సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, కత్తి ప్రభాకర్‌గౌడ్, కంది రాజిరెడ్డి, వృషకోయిల రమేష్, మాదాసు రమేష్, మార్కొండ రమేష్‌పటేల్, మార్క సుమతి, పార్ల అనిల్, గాడిచర్ల భూమయ్య, కొండ్ర సురేష్, ఏదులాపురం అశ్వన్‌తేజ, అడప రవి, పోచంపల్లి శ్రీనివాస్, ఉయ్యాల శశిదర్, బండి రాకేష్, పూసాల బోసు, పిన్నింటి రాజేందర్‌రెడ్డి, చిలువేరి భరత్, బల్ల అంజి, రుద్రజు గణేష్, బాలగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా 3వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**వేములవాడ, ప్రభాతవార్త :**

సిఐటియు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా 3వ మహాసభల కరపత్రాన్ని వేములవాడలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు గుర్రం అశోక్, ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన జరిగే సిఐటియు జిల్లా మూడవ మహాసభను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మికుల సమస్యలపై హక్కుల సాధనకై నిరంతరం పోరాడుతున్న సిఐటియు బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త కార్మిక చట్టాల వలన రాబోయే కాలంలో కార్మికులందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రానుందని యజమానులకు అనుకూలంగా కార్మికులను కట్టుబానిసలుగా చేసే విధంగా చట్టాలు తీసుకువస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్ని ప్రైవేటుపరం చేస్తూ జాతి సంపదనంతా బడా పెట్టుబడీదారులకు అప్పనంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దోచిపెడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభలో నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, ముక్తికాంతం అశోక్, జవ్వాజి విమలక్క, గురుజాల శ్రీధర్, మల్లారపు ప్రశాంత్, చిలుక బాబు, మల్యాల నర్సన్న, పర్శరాములు పాల్గొన్నారు.



## మున్సిపల్ సాధారణ సమావేశం

### - 32 ఎజెండా అంశాలకు ఆమోదం

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అధ్యక్షతన బుధవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఇందులో 32 ఎజెండా అంశాలపై పాలకవర్గం, కోఆప్షన్ సభ్యులతో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వార్డులలో టెండర్లు పూర్తయి కాంట్రాక్టర్లు ఇంకా పనులు ప్రారంభించలేదని, పలు సమస్యల గురించి కౌన్సిలర్లు చైర్పర్సన్ దృష్టికి తీసుకురాగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంట్రాక్టర్లతో అధికారులు మాట్లాడి పనులు ప్రారంభించేలా చేయాలని చైర్పర్సన్ సూచించారు. వేములవాడ పట్టణంలో మున్సిపల్ నుండి చేయబోయే పలు అభివృద్ధి పనులపై పాలకవర్గం సభ్యులు చర్చించారు. సమావేశం అనంతరం కౌన్సిలర్లతో కలిసి నంది కమాన్ వద్ద ఏర్పాటు చేస్తున్న జంక్షన్ల డెవలప్మెంట్ పనులను మున్సిపల్ చైర్పర్సన్ మాధవి పరిశీలించారు. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేష్, పబ్లిక్ హెల్త్ డిఈ తిరుపతి, ఏఈ నర్మద, పాలకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజన్న ఆలయం ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజన్న ఆలయం ముందు బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసులను కాపాడాలని, ధరణి వ్యవస్థను రద్దు చేయాలని, అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లాల వద్ద వడ్లు జోకడంలో రైతుల తరుగు కింద ఐదు కిలోలు ఏడు కిలోలు తరుగు తీయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగంలో పూర్తిగా విఫలమైందనే విషయాన్ని ప్రజలు గమనించాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, ఫిరోజ్ బాషా, జడ్పీటీసీ నాగం కుమార్, కరుణాకర్, పాత సత్యలక్ష్మి, చిలుక రమేష్, బొజ్జ భారతి, నాగుల రాము, చిలుక తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షులు జై హనుమాన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ముక్తికాంత అశోక్ ఎన్నిక

**వేములవాడ, ప్రభాతవార్త :**

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా రాజన్న సిరిసిల్ల జిల్లా రైతు సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్న ముక్తికాంతం అశోక్ ఎన్నికయ్యారు. నల్లగొండ జిల్లాలో ఈ నెల 27, 28, 29 తేదీలలో రైతు సంఘం రాష్ట్రం రెండో మహాసభలు జరిగాయి. ఈ సభలో ముక్తికాంతం అశోక్‌ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం రైతు సంఘం పోరాడుతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు పోరాటలు నిర్వహించి రైతుల పక్షాన రైతు సంఘం నిలబడిందన్నారు. రాష్ట్ర కమిటీకి తనను ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలో రైతుల సమస్యల పట్ల మరిన్ని ఉద్యమాలు పోరాటాలు రూపొందించడం కోసం పనిచేస్తానని తెలిపారు.




## బిజెపి రూరల్ మండల కార్యవర్గ సమావేశం

**వేములవాడ, ప్రభాతవార :** వేములవాడ పట్టణంలోని భీమేశ్వరగార్డెన్స్‌లో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మార్త సత్తయ్య, రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్ణయాలతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన నిర్ణయాలు, జరగబోయే సెస్ ఎన్నికల దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు నాయకులు ఏవిధంగా పోరాటం చేయాలనే దానిపై చర్చించారు. ఈ సమావేశంలో మండల నాయకులు, అన్ని మోర్చాల నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణలో దోపిడీకి గురవుతున్న రైతులు

### -ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**ధర్మపురి, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ రైతుబంధు ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ రైతులు మిగతా విషయంలో అన్ని రకాలుగా దోపిడీకి గురవుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేకంగా పాలన



కొనసాగుతుందని, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్మపురి మండల కేంద్రంలో బుధవారం రైతు నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీవన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే విషయంలో మిల్లర్లు తరుగు పేరుతో రైతులను తీవ్రంగా నష్టానికి గురిచేస్తున్నారని విమర్శించారు. గత వైయస్సార్ పాలనలో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడంతో పాటు రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించేదని రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని ఎన్నో రకాల సబ్సీడీలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు లబ్ధిపొందుతున్న రైతుబంధు కంటే ఎక్కువగానే వ్యవసాయపరంగా ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరు పట్ల నష్టం వాటిల్లుతుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందంటూ ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చారని, తమ తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యమ ఆకాంక్ష ఎంతవరకు నెరవేరిందని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా లభించిందని, ప్రస్తుతం రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు. బుగ్గారం మండలంలో గల రోడ్లవాగు విషయానికి వస్తే సుమారు ఆరేళ్ల క్రితం రోడ్ల వాగు ఆధునీకరణ పేరుతో అభివృద్ధి పనులు చేపట్టారని అవి ఇంతవరకు పూర్తికాకపోవడంతో రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగడం లేదని విమర్శించారు. రోడ్లవాగు ఆధునీకరణ పనులు సైతం సక్రమంగా జరగడం లేదని, ప్రణాళిక లేకుండా పనులు కొనసాగుతున్నాయని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, కుంట సుధాకర్, సింహరాజు ప్రసాద్, రఫీయోద్దీన్, స్తంభంకాడి గణేష్, పాల్గొన్నారు.

## బీజేపీ కార్యవర్గ సమావేశం

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి బిజెపి పార్టీ సిద్దంగా ఉందని, రాష్ట్ర రథ సారధి బండి సంజయ్ సారథ్యంలో పార్టీ బూత్ మరింతగా బలోపేతమైందని, రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడానికి సిద్దంగా ఉందన్నారు. సెస్ ఎన్నికల్లో కూడా తమ ప్రభావం చూపిస్తామని అన్నారు. ఇటీవల మరణించిన మండల ఉపాధ్యక్షులు మైలారం పున్నాలుకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి మ్యాకల మహిపాల్, బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి, నాయకులు హన్మయ్యాచారి, పెరుక గంగరాజు, మొకిలె విజేందర్, లక్కర్సు శశికుమార్, లోకోజు సతీష్, పత్తిపాక శ్రీనివాస్, లింగంపల్లి బాబు, దుర్శెట్టి రాజు, పొంచెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రవి శంకర్‌కు ఆర్ట్ పెయింటింగ్ అందజేసిన ప్రముఖ ఆర్టిస్ట్ ప్రభు

**-- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అవకాశం కల్పించండి**

**-- ప్రముఖ చిత్రకారుడు, జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)**

జమ్మికుంట, ప్రభాత వార్త:

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నివాసంలో బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తను గీసిన వర్ణచిత్రాన్ని బహుకరించి, శాలువాతో సత్కరించారు. అనంతరం జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవి ఎస్‌సి మహిళకు కేటాయించగా తమ సతీమణి అంబాల లత ప్రభాకర్ (ప్రభు)కు మద్దతివ్వాలని కోరారు. తను తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు కూడా టిఆర్ఎస్ పార్టీ పదవి రాలేదని అయినప్పటికి నిరాశ చెందకుండా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడుతూ తమ వంతుగా కృషి చేస్తున్నానని చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్‌కు వివరించి, తమ మద్దతు ఇవ్వాలని, అధిష్టానానికి తెలుపాలని కోరారు. జమ్మికుంటతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి వీణవంక, ఇల్లందకుంట, హుజురాబాద్, కమలాపూర్, చిట్యాల, మొగుళ్ళపల్లి, పెద్దపల్లి, మానకొండూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలతో, రైతులతో మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. రైతులు పండించిన పంటలపై వాటికి రావాల్సిన మద్దతు ధరల గురించి క్షుణ్ణంగా తెలుసునని రైతులు పండిస్తున్న పంటలపై రసాయనికి ఎరువుల వల్ల పంటలు నాశనమయి తక్కువగా దిగుబడి వస్తుందని అందుకుగాను పండించే పంట ఎక్కువ దిగుబడి రావడానికి రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సమావేశాల ద్వారా తెలియజేశారని తెలిపారు. కాబట్టి అధిష్టానం కొత్త వారికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్వరాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమ సమయంలో తన ఆట, పాటలతో డప్పు వాయిద్యాలతో కళాకారులను సేకరించి ఉద్యమం ఉవ్వేత్తున లేవడానికి తన వంతుగా కృషి చేస్తూ డప్పు కొట్టి దరువేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఒక ఆర్టిస్ట్‌గా తెలంగాణ ఉద్యమం ఎన్నో బ్యానర్లు, వాల్ రైటింగ్‌లు రాస్తూ రాష్ట్ర ప్రజలను చైతన్యం చేయడంలో ముందున్నానని తెలిపారు. అదే విధంగా ఒక జర్నలిస్ట్‌గా నాటి ఉద్యమ సమయంలో టిజెఎఫ్ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అల్లం నారాయణ స్థాపించినటువంటి సంస్థల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జర్నలిస్టులందరిని ఏకతాటిపై నడిపించి, స్వరాష్ట్ర సాధన కోసం వందలాది మంది జర్నలిస్టులను ఢిల్లీకి పంపించి జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొనే విధంగా చేశానని తెలిపారు. కాబట్టి తమకు అవకాశం ఇస్తే ఈ ప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాలతో, రైతులతో సత్సంబంధాలతో ఉంటూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, రైతులకు మెరుగైన సేవలు అందిస్తానని విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వం

**-- తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కార్యకర్తలందరం కష్టపడి పనిచేసి రాబోయే రోజుల్లో తెలంగాణలో రాజ్యాధికారం బిజెపి దేనని తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. మండలంలోని కొత్తపల్లిలోని ఒకేషన్ హాల్‌లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా వ్యవహరించిన అధ్యక్షులు మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో బిజెపికి ప్రజల నుండి మద్దతు ఉన్నదని, వారు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో కార్యకర్తలు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. బూత్ కమిటీలను పూర్తి చేసి సంస్థాగతంగా బలోపేతం చేయాలని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనగదొక్కబడుతున్నారని ఆరోపించారు. జిల్లా ఈసీ సభ్యులు బుట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బోనాల మోహన్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా ఈసీ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వైద్యుల వెంకట రెడ్డి, పబ్బ తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎలగందుల సుమలత తదితరులు పాల్గొన్నారు.



## మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్

శంకరపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కొరకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందని, డిసెంబర్ 1న తెలంగాణ స్వరాష్ట్ర సాధన తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు శంకరపట్నం మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కీసర సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం శంకరపట్నంలో ఉమ్మడి జిల్లా కరీంనగర్ యువత అధ్యక్షులు పందుగ బాలు ముదిరాజ్‌తో పోలీస్ స్టేషన్ కిష్టయ్య సంస్మరణ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం యువత అధ్యక్షులు గూళ్ళ రాజు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పల్లె స్వరూప, యువత పిఆర్ఓ రెడ్డి సురేష్, జిల్లా కార్యదర్శి నూనె సతీష్, రవి, గౌరవ అధ్యక్షులు పొలగోని బిక్షపతి, నరేష్, కిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## పండగలా అయ్యప్ప పడిపూజ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

గట్టు బాబు గురుస్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లోని ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ మారుమోగింది. అయ్యప్ప పూజ కార్యక్రమానికి జిల్లాతో పాటు మండలంలో అన్ని గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పాల్గొని విజయవంతం చేశారు. పంచామృతాలతో అయ్యప్పకి అభిషేకం, పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడివోతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు. కరీంనగర్ నుండి శబరిమలయ్యకు పాదయాత్ర చేసిన అయ్యప్ప స్వాములను ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి వారిని సన్మానించారు.



## తాడికల్‌లో శబరిమల భక్తుల నిత్య అన్నదానం

శంకరపట్నం, ప్రభాత వార్త:

తాడికల్ గ్రామంలో తాడికల్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శబరిమల భక్తులు నిత్య అన్నదాన కార్యక్రమం నవంబర్ 30 నుండి జనవరి 14 వరకు తాడికల్ శివాలయంలో నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి గల భక్తులు కమిటీలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



## తెలంగాణ డార్ట్ బాల్ జట్టుకు ఎంపికైన జ్యోతిష్మతి విద్యార్థులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ డార్ట్ బాల్ అసోసియేషన్ నిర్వహించిన సీనియర్స్ సెలక్షన్స్‌లో జ్యోతిష్మతి బి.టెక్ విద్యార్థులు బి. విజయ్ థర్డ్ ఇయర్ (సిఎస్ఎం), ఎండి. అమీర్‌ఖాన్ సెకండ్ ఇయర్ (ఈఈఈ) లు డిసెంబర్ 10వ తేది మైసూర్‌లో జరగనున్న సీనియర్ జాతీయ పోటీలకు ఎంపిక కావడంపై కళాశాల ఛైర్మన్ జువ్వాడి సాగర్ రావు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో పాల్గొని విజయం సాధించాలని కోరారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు, ఫిజికల్ డైరెక్టర్ ఆర్. వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.




## కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ కార్యకర్తలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బీరం వీరన్న, పోలంపల్లి మాజీ సర్పంచ్ బుడిగే కొండయ్య, పోలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్ ల ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నబోయిన రవి, పొలంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు గుంటి మల్లేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్, అశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## బండి ప్రజా సంగ్రామ పాదయాత్రకు సమాయత్తం కావాలి

మల్యాల, ప్రభాత వార్త:

త్వరలో మల్యాల మండలంలో నిర్వహించనున్న బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్ర విజయవంతం చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని మండల బిజెపి అధ్యక్షులు శ్రవణ్ కోరారు. బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... 18 ఏళ్ళు నిండిన యువతీ, యువకులను ఓటర్ నమోదు కార్యక్రమంలో నమోదు చేయుటకు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. దాంతో పాటు పోలింగ్ బూత్ వారిగా బలోపేతం చేయడంతో పాటుగా స్థానిక సమస్యలపై కార్యకర్తలు పాటుపడాలన్నారు.

**-- బిజెవైఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం...**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారని, వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని, ఎన్నికల ముందు టిఆర్ఎస్ ఇచ్చిన విధంగా నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మల్యాల మండల బిజెవైఎం ఆధ్వర్యంలో బుధవారం మల్యాల తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు.



## ట్రాక్టర్ యజామానికి జరిమానా

**సిరికొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో అక్రమ మొరం తీసుకెళ్తున్న ట్రాక్టర్‌ను బుధవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. సిరికొండ గ్రామానికి చెందిన రాథోడ్ సంతోష్‌కి చెందిన ట్రాక్టర్‌గా గుర్తించారు. ట్రాక్టర్ యజామానికి రూ. 4వేలు జరిమానా విధించినట్లు డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ శంకర్, ఆర్ఐ యాజ్వేందర్‌రెడ్డి తెలిపారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు

**సిరికొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్త



నిధుల కోసం తవ్వకాలు చేపేట్టారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద తవ్వకాలు జరిపారు. అటు వైపు వెళ్లే ప్రజలు, వ్యవసాయ కూలీలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రిపూట పొలం పనులకు వెళ్లే రైతులు ఆందోళన చెందుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల జడ్పీటీసీ జాదవ్ అనిల్ సోదరుడు జాదవ్ శ్యామ్‌రావు ఏఎస్సై



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం ఎమ్మెల్యే జోగురామన్న దృష్టికి చేరడంతో వారి స్వగ్రామమైన రాజురా గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ధైర్యాన్ని చెప్పారు. వారి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట మాజీ ఎంపీ నగేష్, ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ ఫోరం అధ్యక్షుడు తదితరులు ఉన్నారు.

## విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు విశ్వజిత్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండలంలోని సాయి లింగి గ్రామంలో బుధవారం దత్తాత్రేయ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తనయుడు టీఆర్ఎస్ యువ నాయకుడు కె ఆర్ విశ్వజిత్ నాయక్ (అడ్వాకేట్) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా విగ్రహానికి గాను పెద్ద మనసుతో రూ.1లక్ష50వేలు ఆధ్యాత్మిక భావనతో ఇచ్చి ఉదారతను చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో సూర్యప్రకాష్ రాథోడ్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, ప్రకాష్, ఆశన్నయాదవ్, తోట ప్రమోద్, రాగి రాంకిషన్, మాజీ సర్పంచ్ పొచ్చన్న, ఎంపీటీసీ చంటి, మున్న, గడుగు పొచ్చన్న, రాజశేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ప్రమాద బీమా పత్రాలు అందజేత

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ



ఎస్. వినోద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈయన కాంగ్రెస్ పార్టీ బీమా పొంది ఉండడంతో, ఉండం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కల్లూరి నవ్య రైలు ప్రమాదంలో మృతి చెందడంతో వీరిఇద్దరి బీమా పత్రాలను పూర్తి చేసి బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ బీమా స్టేట్ కో ఆర్డినేటర్ కార్తీక్‌కు తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అన్నాభావు సాఠేకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీ

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
అన్నాభావు సాఠే మరణానంతరం ఆయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీ రావడం హర్షించదగ్గ విషయమని అన్నాభావుసాఠే అసోసియేషన్ సెక్రటరీ



గాయ కాంబ్లే బాలాజీ అన్నారు. మహారాష్ట్రలోని మహాత్మా గాంధీ మిషన్ యూనివర్సిటీ ఔరంగాబాద్ అధికారులు ఆదివారం సాఠే కోడలు సావిత్రీబాయి సాఠేకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అన్నాభావుసాఠే కమిటీ సభ్యులు మండల కేంద్రంలో బుధవారం సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మలేకర్ విజయ్, గాయ్‌కాంబ్లే సుదర్శన్, గాయ్ కాంబ్లే మారుతి, సాగోరే లహుదాస్, లోఖండే ఆకాష్, గజ్‌భారే కుశాల్, గాయ్ కాంబ్లే నాగ్నాథ్ పాల్గొన్నారు.

## పల్లి(కె)లో పశువైద్య శిబిరం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండలంలోని పల్సి(కె) గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈసందర్భంగా కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ దత్తత గ్రామంలో వ్యవసాయ పనిముట్లు, స్ప్రింక్లర్స్, పైప్స్ ఏడుగురు రైతులకు, మేకల యూనిట్స్, కోళ్ల యూనిట్స్ సరఫరా చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కళ్యాణం,లక్ష్మీ రాజేశ్వర్, స్థానిక సర్పంచ్ నైతం జ్ఞానేశ్వర్, పశువైద్యాధికారి దూద్‌రాం, స్వామి, సౌమ్య, విజయ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

## మహిళా సంఘం ఆధ్వర్యంలో రిపోర్టర్‌లకు సన్మానం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండల నూతన విలేకరుల కమిటీని ఎన్నుకోవడ జరిగింది.



ఇందులో అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ,కోశాధికారి తిరుపతి, సలహాదారులు చిన్నన్నలకు బుధవారం మహిళా సంఘం నాయకురాలు, ఆదిలాబాద్‌జిల్లా రైతుబంధు డైరెక్టర్ సునీతారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎల్లప్పుడు పోరాడుతూ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు సారథిగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల యాదవ్ సంఘం నాయకులు మేకల రవికాంత్ యాదవ్, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, రమణ, పద్మ, ఆశవర్కర్లు లక్ష్మీ రాధిక, ప్రేమనగర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**నేరడిగొండ,ప్రభాతవార్త:**
మండలంలోని ధన్నూర్(డి) కారోబార్ సతీమణి కోర్టికల్ (కె) ఉప సర్పంచ్ సాబ్లే లక్ష్మికి ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్‌తో గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారిని కలిసి పరామర్శించి త్వరగా కోలుకోవాలని మనోధైర్యాన్ని ఇచ్చారు. బలరాంతో పాటు సాబ్లే సంతోష్, గంగారెడ్డి ఉన్నారు.

## స్పర్శ సోషల్ ఫౌండేషన్ సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ మండలంలోని రేగులగూడ, ఊట్‌పల్లి గ్రామాల్లో స్పర్శ సోషనల్ ఫౌండేషన్ సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఆత్రం లక్ష్మి రాంషా, కె.భీంరావు సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ భానుప్రకాష్ (ఎస్పియం వైద్యుడు),స్టాఫ్ ఏఎన్ఎం లక్ష్మి,వి. శిరీష, ఆరోగన సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారుర. ఈ సందర్భంగా ఏకే మిశ్రా యూనిట్ హెడ్, ఎంఎస్ గిరి జీఎం (ఐఆర్అండ్‌హెచ్ఆర్)లు వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో నాగరాజ్ (హెచ్ఆర్), శ్రీకాంత్ బోరే (ఏడీఎం), ఇందారపు రాజేశ్వర్, గ్రామ పంచాయతీ సెక్రటరి రమేష్, ఎస్పియం వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘాల అభివృద్ధికి అందరూ సహకరించాలి

### ... జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

పురపాలక సంఘాల పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాల అమలుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించి కౌన్సిలర్ సాధారణ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చాహత్ బాజ్‌పాయితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు కూరగాయలు, మాంసం,ఇతరాత్ర అన్ని ఒకేచోట లభించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతీ మున్సిపాలిటిలో రూ. 7.20 కోట్ల వ్యయంతో చేపట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటిలోని అన్ని వార్డులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అంతర్గ రహదారులు, మురుగు కాలువలు శుభ్రంగా ఉంచాలని, ప్రతీ ఇంటింటి నుండి తడి,పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. వైకుంఠదామంలో నీరు ,విద్యుత్, ఇతరాత్ర మౌళిక సదుపాయాలు కల్పించి వినియోగించుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. 2022-23 సంవత్సరానికి సంబంధించి పురపాలక సంఘాలకు కేటాయించిన నిర్ధేశిత లక్ష్యాలను 100శాతం పూర్తిచేసే విధంగా అన్ని శాఖల అధికారులు కృషిచేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ అందించి ప్రజలందరికి శుద్ధమైన త్రాగునీరు అందే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అంజయ్య, చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.




## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో షష్టిబోనాల సందడి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో బుధవారం షష్టిబోనాల సందడి నెలకొంది.దూరప్రాంతాల నుండి, ఇరత రాష్ట్రాల నుండి కుటుంబ సమేతంగా భక్తులు వచ్చి ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన పండిన పంటను బోనంగా వండి శివ మల్లన్న స్వామికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తులు క్యూలైన్‌లో వెళ్లి ఆలయంలో శివ మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు నరహరి శర్మ, సంతోష్ శర్మలు భక్తులచే పూజలు చేయించారు.. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచనల మేరకు ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్ గ్రామ పంచాయతీ ద్వారా మున్సిపల్ కాగజ్‌నగర్ వారి ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. అదే విధంగా భక్తులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వేణుగోపాల్ గుప్తా, చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అర్హులైన రైతులు తప్పకుండా ఈ-కేవైసి చేసుకోవాలి

### ... మండల వ్యవసాయాధికారి రామకృష్ణ

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా అర్హులైన రైతులు తప్పకుండా ఈ-కేవైసి చేసుకోవాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ తెలిపారు. డిసెంబర్ 15 వరకు గడువు పొడగించి మరోసారి అవకాశం కల్పించినందున ఇప్పటి వరకు ఈ-కేవైసి చేసుకోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అర్హులైన రైతులు తమ ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా , పట్టాపాసుసుక్తకం వివరాలతో ఫోన్‌లో, మీసేవ కేంద్రాల్లో ఈ-వైసి చేసుకోవచ్చని లేదా స్థానికంగా ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయం తీసుకోవాలని ఫోన్ దార్వా నమోదు చేసేసుకునే రైతులు డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. పిఎంకిసాన్. జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ-కేవైసి చేసుకో వచ్చన్నారు. ఈ-కేవైసీ చేసుకో కుండే కేంద్ర సాయం అందదని రైతులు గమనించి సద్విని యోగం చేసుకోవాలని కోరారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**

మండలంలోని లోనవెల్లి దుబ్బగూడ నందు ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మండల కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, సర్పంచ్‌లు చంద్రకళ, యాదగిరి బ్రహ్మయ్య, ఏపీఎం దుర్గయ్య,సీసీ రాజేష్‌నాయక్, నాయకులు దోని రవీందర్, ప్రేమ్‌సాగర్‌గౌడ్, తోట మమేష్, చొక్కారావు, మహేందర్ నాయక్, లాలాజీ, సతీష్, రూప్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 30 పోలీస్‌యాక్ట్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా ప్రశాంత వాతావరణాన్ని పెంపొందించడంలో భాగంగా 30 పోలీస్‌యాక్టును అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాక్టు నవంబర్ 30 నుండి డిసెంబర్ 31 వరకు జిల్లా అంతటా అమలులో ఉంటుందని తెలిపారు. ఈ యాక్టు అమలులో ఉన్నందున జిల్లాలో జబ్ డివిజనల్ పోలీసు ఉన్నతాధికారుల నుండి అనుమతులు లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్‌లు, ధర్నాలు, ఊరేగింపులు జరుపవద్దని సూచించారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### .. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుడుల మోహన్ గురుస్వామి

**కెరమెరి,ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్ర ఆర్థిక మాజీ సలహాదారుడలు మోహన్



గురుస్వామి అన్నారు. బుధవారం మండలంలోని బాబిఝురి పాఠశాల విద్యార్థులకు స్వెటర్లు, జోడేఘాట్ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేస్తు విద్యాభివృద్ధి సాధించుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడలు ఆరోగ్యానికి, మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలాన్స్ జర్నలిస్టు హర్భజన్‌సింగ్, ప్రధానోపాధ్యాయుడు మోతిరాం, జంగు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి జిల్లా ఉపాధ్యాక్షుడిగా ఖాండ్రె విశాల్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడిగా ఖాండ్రె విశాల్ రెండోసారి నియమించబడ్డారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. 2020లో బీజేపి జిల్లా ఉపాధ్యా క్షుడిగా ఎంపికైన విశాల్ మళ్లీ అతనిపై ఉన్న నమ్మకంతో రెండోసారి ఉపాధ్యా క్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాక్షుడు జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆడపడుచులకు పెద్దన్నగా కేసిఆర్

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**

పేదింటి ఆడపడుచులకు పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఉంటున్నారని జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 48 మందికి బుధవారం రైతు వేదికలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఒక వరం లాంటిందని అన్నారు. ఏ రాష్ట్రంలోని లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో అమలు చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలు అడగకుండా ఈ పథకాలను అమలు చేయడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి జమీర్, ఎంపిపి చునర్‌కర్ సువర్ణ, మండల కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, సర్పంచ్‌లు బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ తోట మహేష్, నాయకులు మహేందర్ నాయక్, ఇఫాత్ హుస్సేన్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# మానకొండూర్‌లో విషాదం

### -ఇద్దరు మహిళలపై దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు-అక్కడికక్కడే మృతి
### -తల్లి మృతితో అనాధలైన పిల్లలు
### -మృతదేహాలతో ప్రధాన రహదారిపై ధర్నా

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానంకొండూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై ఇద్దరు మహిళలపై ఆర్టీసీ బస్సు దూసుకెళ్లడంతో కడమంచ రాజవ్వ(40), పత్తం లచ్చువ్వ(36)అనే ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందినట్లు బుధవారం గ్రామస్తులు తెలిపారు. సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మాన కొండూర్‌లోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన కడమంచ రాజవ్వ, పత్తం లచ్చవ్వ ఇద్ధరు మహిళలు బుధవారం తెల్లవారుజామున కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా కరీంనగర్ నుండి వరంగల్ వెళ్లె ఆర్టీసీ బస్సు ఆ ఇద్దరు మహిళలపై దూసుకెళ్లింది. ఆర్టీసీ బస్సు కిందనే ఇద్దరు





సుమారు 20మీటర్ల దూరం వరకు దూసుకెళ్లడంతో అక్కడే మృతి చెందారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సును నిలిపివేయకుండా వెళ్లడంతో గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు వెంబడించి ఆర్టీసీ బస్సును పట్టుకున్నారు. ఇద్దరు మహిళల మృతికి నిజామాబాద్ డిపో ఆర్టీసీగా పోలీసులు గుర్తించి డ్రైవర్‌ను అదుపులోకి తీసు కున్నారు. ఇద్దరు మహిళల మృతితో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతి చెందిన ఇద్దరు మహిళల భర్తలు కొన్నేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందారు. నేడు లచ్చవ్వ మృతితో వీరి ఇద్దరు పిల్లలు చందు, అర్చన అనాధలయ్యారు. మృతుల కుటుంబబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

-ప్రధాన రహదారిపై మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా

**-ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం, రెండు కుటుంబాలు బలి**

ఆర్టీసీ డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యం కారణంగా లచ్చువ్వ, రాజవ్వ అనే ఇద్దరు పేద కుటుంబాలు రోడ్డున పడగా, మృతురాలు లచ్చవ్వ పిల్లలు అనాధలయ్యారు. మృతిచెందిన ఇద్దరు మహిళల



భర్తలు కొన్నేళ్ల క్రితను మృతి చెందగా కుటుంబ బాధ్యతలు చేపడుతూ కరీంనగర్‌లోని ప్లాస్టిక్ షాపుల్లో కూలి పనిచేస్తూన్నారు. ఆర్టీసీ డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యం కారణంగా రహదారిపై నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరు మహిళలపై బస్సు దూసుకెళ్లడంతో అక్కడే మృతి చెందారు. ఆర్టీసీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకొని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సాయంత్రం కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై రెండు మృతదేహాలతో ధర్నా చేపట్టారు.

# ప్రభుత్వం పట్టణ అభివృద్ధిపై నిర్లక్ష్యం

### జగిత్యాల పట్టణంలో అభివృద్ధి అంతంత మాత్రమే
### ఓట్ల కోసమే యావర్ రోడ్డు విస్తరణ జపం
### విస్తరణ నోచుకోని యావర్ రోడ్డు
### పెరుగుతున్న ప్రమాదాలు,పట్టించుకోని పాలకులు
### బిజెపి నియోజకవర్గ ఇంచార్జి ముదుగంటి రవీంధర్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డు విస్తరణ పనులపై ఎవరికి చిత్తశుద్ధి లేదని కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం చేసే జపంగా మార్చేశారని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి ముదుగంటి రవీంధర్‌రెడ్డి అన్నారు.బుధవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముదుగంటి రవీంధర్ రెడ్డి మాట్లాడారు.జగిత్యాల మున్సిపాలిటీ 1952 లో ఏర్పాటై శరవేగంగా అభివృద్ధి చెందుతూ గ్రేడ్-3 మున్సిపల్ నుంచి గ్రేడ్-1 గా ఎదిగిందన్నారు.అయినా ఏండ్ల నుంచి యావర్ రోడ్డు విస్తరణ కేవలం మాటలకే పరిమితమైందన్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అధికారంలోకి వస్తే విస్తరణ చేస్తామని ప్రకటిస్తూ దశాబ్దాలుగా ప్రజలను వంచిస్తూ వస్తున్నారన్నారు.రాష్ట్ర ఏర్పాటు తదుపరి జిల్లాల విస్తరణలో జగిత్యాల జిల్లాగా మారిందన్నారు.అదే తరహాలో రోజురోజుకు జగిత్యాల జిల్లాకు వచ్చే వారితో పట్టణ రోడ్లపై ఒత్తిడి పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయన్నారు.అలాగే ప్రమాదాలు పెరుగుతున్నాయని,ప్రధానంగా యావర్‌రోడ్డుపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. 1989 లోని మాస్టర్ ప్లాన్‌లోనే యావర్‌రోడ్డు విస్తరణపై క్లారిటీ ఉందని,ఆనాటి నుంచి నేటి వరకు పాలకులు యావర్‌రోడ్డు విస్తరణ పనులను చేపట్ట డమే మానేశారన్నారు.యావర్‌రోడ్డునే వంద ఫీట్ల విస్తరణతో కేవలం 212 మందికి నష్టం వాటిల్లుతుందని ముదుగంటి రవీంధర్‌రెడ్డి చెప్పారు.ఇందులో చాలామందికి పాక్షికంగా నష్టం జరుగుతుండగా కేవలం 20 నుంచి 25 మందికి పూర్తిగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. యావర్‌రోడ్డు ముఖ్యమైన సెంటర్లు ఉన్నాయని అన్నారు.పాలకులు ప్రభుత్వ కార్యాలయాల్లోని గోడలను మాత్రమే వెనక్కు జరిపి యావర్‌రోడ్డు విస్తరణ మానేశారని అన్నారు.గత ఎన్నికల




సమయంలో అధికారంలోకి వస్తే యావర్ రోడ్డు విస్తరణ చేపడతామని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ప్రకటించాడని అలాగే 2017 నవంబర్ నెలలో జగిత్యాలకు వచ్చిన పట్టణా భివృద్ధి శాఖ మంత్రి కెటిఆర్ కూడా హామీ ఇచ్చారని ఇప్పటికి విస్తరణ పనుల జాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఏసిఎస్ రాజు,చీటి చంద్రశేఖర్‌రావు, గుర్రం రాము, మాడిశెట్టి మల్లేషం,లక్ష్మారెడ్డి,ఇత్తడి రాజారెడ్డి, మొర్రి విజయ్, గోగికారి మహేంధర్, పోరండ్ల బిక్షపతి, బిట్టు, మారుతి, నిఘాబాబు, కూర్మచలం సతీష్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్ ,కాసారపు శ్రీనివాస్, గోపురం సాయి, నాగరాజు, కోల రాజ్‌కుమార్, తరాల మహేష్, చుక్క అశోక్, ఎక్కల్‌దేవ్ చిన్న మల్లేష్, బొమ్మిశెట్టి ప్రవీణ్,శంకర్,పిట్టల రాకేష్,గాజోజి సంతోష్,అనిల్ ఉన్నారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

ప్రతి ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవీ విరమణ సహజం అని, కానీ వారు చేసిన సేవలనే నిత్యం గుర్తుంటాయని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా సివిల్ విభాగంలో జెఇగా విధులు నిర్వహించిన ఎం.సుదర్శన్ యాదవ్, జిఎం ఆఫీస్ జిఎం సర్వే విభాగంలో సీనియర్ ట్రేసర్‌గా విధులు నిర్వహించిన వి.సత్యనారాయణ బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయం ఆవరణలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించగా జిఎం ఎ.మనోహార్ హాజరై ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారుల సంఘం నాయకులు చంద్రమౌళి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం సివిల్



ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఏరియా సర్వే అధికారి బివివి.ప్రసాద్, ఐటి మెనేజర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జిఎం ఆఫీస్ సిబ్బంది తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా మండల కేంద్రానికి చెందిన గాండ్ల శిరీషకు 60వేల రూపాయల, ఎస్‌డి.ఫర్హానకు 16వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు కాగా కమాన్‌ఫూర్ బస్టాండ్ ఆవరణలో బుధవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు తెరాసా మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, జూలపల్లి సర్పంచ్ పొలుదాసరి సాయి కుమార్, వార్డు సభ్యులు జంగపల్లి లక్ష్మణ్, కాస రవి, దాసరి రాంచందర్, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, నక్క శంకర్, గడప క్రిష్ణమూర్తి, అంబటి కనకయ్య, దేవునూరి చంద్రమౌళి, గొడిశెల స్వామి, పెండ్లి నారాయణ, అమీర్ ఖాన్, గొడిశెల లింగస్వామి, తోట రాజ్‌కుమార్, మాదాసు లింగయ్య తదితరులున్నారు.

## ఓసిపి 3లో ఢీకొన్న ఆఫ్ లోడింగ్ వొల్వో డంపింగ్ ట్రక్స్

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో ఆఫ్ లోడింగ్ సుశీ కంపెనీకి చెందిన రెండు వొల్వో డంపింగ్ ట్రక్స్ బుధవారం ఉదయం ఢీకొన్నాయి. ఈ ఘటనలో వెనుక నుంచి వచ్చి ఢీకొట్టిన డంపింగ్ ట్రక్ ఆపరేటర్ కన్నాల బోడగుట్ట గ్రామానికి చెందిన శ్రీనివాస్ కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్య ్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ప్రాజెక్ట్ కార్యదర్శి చంద్రయ్య సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

## సచ్‌దేవాలో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం ఎన్టీపీసీలోని సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బుధవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది. రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఇడి సునీల్ కుమార్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను చూసి అందరినీ అభినందించారు. విద్యార్థులు దాదాపు 250 సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలో రీజనల్ డైరెక్టర్ సునీల్ కుమార్‌కు విద్యార్థులు వివరించిన విధానం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించిన ఎన్టీపీసీ రామగుండం ఇడి సునీల్ కుమార్ మాట్లాడుతూ వారిని ప్రశంసించారు. సచ్‌దేవా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను రామగుండంలోని వివిధ పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞాన్ చంద్, ఎన్టీపీసీ హెచ్‌ఆర్ ఏజిఎం విజయలక్ష్మి తదితరులున్నారు.

## ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా పొలాస శ్రీ పౌలస్తేశ్వర స్వామి ఆలయ ప్రహరీ గోడ కొరకు జిల్లా పరిషత్ నిధులు విడుదలైన సందర్భంగా ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో బుధవారం నిర్మాణం పనులు ఆలయ చైర్మన్ మర్రిపెల్లి కొండల్ రావు పర్యవేక్షణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాణ నిధుల కొరకు సహకరించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌కు ఆలయ పాలకమండలి,గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజంగి భారతి నందయ్య,ఎంపిపి పాలెపు రాజు,ఈఓ వేణుగోపాల్,ధర్మకర్తలు రంగు రాజయ్య,భారతపు భూమన్న,గుండేటి బేబి రాణిరాజు,అటుకుల తిరుపతమ్మ,ఎన్నాకుల అశోక్,కొంద్ర రవి,పూజారుల గోవర్ధన్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో కార్పొరేట్ స్థాయిలో

# విద్యా,వైద్యం

### ర్త్రాషంలో విద్య అభివృద్ధికి సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి

### సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరు దరి చేరాలి

### రోగులు ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



రాష్ట్రంలో ప్రభుత్వం విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయిలో విద్యా,వైద్యం అందించడానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నాడని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 1.80 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్‌ను ప్రారంభించి అనంతరం ధరూర్ క్యాంప్ బసవేశ్వర విగ్రహం దగ్గర 1.30 కోట్లతో ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే రాష్ట్రంలో నూతనంగా పాఠశాలలు గురుకులాలు కళాశాలలుతో పాటు ఆసుపత్రులు రోగులకు ప్రతి ఒక్కరికి అందించాలనే విధంగా ఎమ్మారై సిటి స్కాన్ డైలీ సెంటర్లో ల్యాబ్‌లు ఎక్స్‌రేలు తదితర వాటిని ఏర్పాటు చేసి రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్యం చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారు సంక్షేమ పథకాలు పొందాలని అధికారులు అర్హులను గుర్తించి వారికి అందజేయాలని పేర్కొన్నారు.



అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ రైతులు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్రంలో తాగునీరుకు ఎలాంటి డోకా లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,కలెక్టర్ జి.రవి,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిఎంహెచ్‌వో శ్రీధర్,కౌన్సిలర్‌లు పిట్ట ధర్మరాజు,జంబర్తీ రాజ్‌కుమార్,జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి మడవి గంగారాం, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసిలకు 50% రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

### బిఎస్పీ జిల్లా అధ్యక్షులు లింబాద్రి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే బిఎస్పీ లక్ష్యమని ఆ దిశగా నడుస్తున్నామని బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి తెలిపారు.బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ ఆదేశాల మేరకు బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బిసిలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇదే దిశలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారని సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు లింబాద్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి బిసి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు, శ్రీహరి, చంద్రశేఖర్, విజయ్, ప్రకాష్‌గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కాశీనాథంలు మద్దతు తెలిపారు. సోమవారం రోజున ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బిసి సంఘాలకు చెందిన మేధావులు యువకులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మద్దెల నారాయణ, సంపత్‌కుమార్, విజయ్‌దేవి సింగ్,రాథోడ్,ప్రవీణ్,శ్యామ్,రవి తదితరులు పాల్గొన్నారు.

## కమీషనరేట్‌లో నిషేధాజ్ఞల కొనసాగింపు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేదాజ్ఞలు డిసెంబర్ 01 నుంచి జనవరి 01, 2023 వరకు కొనసాగిస్తున్నట్లు రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి మరింత పొడగించే అవకాశం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## సొమ్ము కేంద్రంది

# సోకు కేసీఆర్‌ది

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కేంద్రం ఇచ్చే నిధులతో కేసీఆర్ సర్కారు సోకు చేస్తోందని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు విమర్శించారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగాభైంసా మండలం మహాగాంలో మాట్లాడారు. జిల్లాలో ఇంతపెద్ద పంచాయతీగా ఉన్న మహాగాంకు గ్రామపంచాయతీ బిల్డింగ్ లేదంటే కేసీఆర్‌కు సిగ్గు ఉండాలని కామెంట్ చేశారకు. ఇక్కడి అభివృద్ధి పనులకు ఎంపి ల్యాండ్స్ కింద నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమాన్ మందిరం నుండి వడ్డెర కాలనీకి వెళ్లే రోడ్డుకు రూ.10 లక్షల నిధులు విడుదల చేశామని, ఇందుకు సంబంధించిన సాంక్షన్ లెటర్ ఇచ్చినట్లు తెలిపారు. గొల్లకురుమ కుటుంబాలను ఆదుకునేందుకు కేంద్ర మంత్రి రూపాలతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం నిధులతోనే జరిగిందన్నారు. ఎన్ని సీసీ రోడ్లంటే అన్ని వేసేందుకు కృషిచేస్తానని హామీనిచ్చారు. ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకునేందుకు టీఆర్ఎస్ సర్కారు ఎన్నో కుట్రలు చేస్తున్నా... న్యాయమే నమ్ముకుని ముందకు సాగుతున్నామన్నారు.

నిర్మల్ వార్త

## రైతుల సమస్యలు పట్టించుకోకపోతే ఊరుకునేది లేదు

*ముథోల్,ప్రభాతవార్త :*

రైతుల సమస్యలు పట్టించుకోకపోతే ఊరేకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్‌రావు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పెద్దపీఠ వేస్తామని చెప్పి అబద్దపు హామీలిచ్చి రైతులను నట్టేట ముంచడం శోచనీయమని తెలిపారు. రైతులు పండించినటువంటి ప్రతీ పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫి చేయాలని, రైతుల కొరకు వ్యవసాయ రంగంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా అనేక సంస్కరణలు చేపట్టాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశామని వెల్లడించారు. గతంలో రైతులు, బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటాలు నిర్వహించి వాళ్ల అభ్యున్నతి కొరకు పాటు పడినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. ఎవరెన్ని పార్టీలు మార్చిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాను మోసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ఇంచార్జి అంజద్ షేక్, యూత్ కాంగ్రెస్ నాయకులు సూర్య, వంశీ, విలాస్, పటేల్, హైమద్‌ఖాన్, సాబ్, బోపి ఇస్మాయిల్, గజ్జరామ్, నకిడి నవీన్, భోజారం పటేల్, పర్ల శ్రీకాంత్, అంబేదర్ రాజు, నకిడి లక్ష్మణ్, రాథోడ్ రాంనాథ్, నాయక్, షేక్ సలీం, షేక్ మాజిత్, తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం పంటల విస్తీర్ణం నిర్ధారణ

### - అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



జిల్లాలో ప్రస్తుత వానాకాలం పంటలో సాగు విస్తీర్ణం వివరాలను నిర్ధారించామని అదనపు కలెక్టర్ వి.లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ 2022-23 సంవత్సరం ఖరీఫ్ సీజన్ సాగు విస్తీర్ణం ధ్రువీకరించేందుకు జిల్లా సమన్వయ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సాగవుతున్న పంటలపై చర్చించి సాగు వివరాలను ధ్రువీకరించడం జరిగిందని, ప్రస్తుత వాతాకాలంలో పంటలో జిల్లాలో 2లక్షల 14వేల 246 ఎకరాల్లో వరి పంట, 63వేల 296 ఎకరాల్లో పత్తి పంట, 829 ఎకరాల విస్తీర్ణంలో మొక్క జొన్న సాగైనాయని నిర్ధారిస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రవీందర్, జిల్లా భూగర్భ జలాల అధికారి రవి శంకర్, ఇరిగేషన్ శాఖ ఈఈలు శ్రీనివాస్, బలరామయ్య, ప్రసాద్, ఉప గణాంకాధికారులు లింగారెడ్డి, షబానా సుల్తానా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎన్‌సిసి

# అధికారి కల్నల్ వికాస్ శర్మ

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

నిర్మల్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వ ఉమ్మడి జిల్లా ఎన్‌సీసీ అధికారి కమెండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ వికాస్ శర్మ బుధవారం తనిఖీ చేశారు. ఎన్‌సిసి ఫస్ట్ ఆఫీసర్ వై.సాయన్న, ప్రధానోపాధ్యాయులు తఫీముద్దిన్, ఉపాధ్యాయులు ఎన్‌సిసి విద్యార్థులు బ్యాండ్‌తో స్వాగతించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసికి సంబంధించిన రిజిస్టర్లు విజిటింగ్ రిజిస్టర్, ఎన్‌రోల్‌మెంట్ రిజిస్టర్, ఈ సంవత్సరం అడ్మిషన్ లిస్టు, క్లోతింగ్ ఇష్యూ రిజిస్టర్, మిగతా అన్ని రిజిస్టర్లు పర్యవేక్షించారు. అసోసియేట్ ఎన్‌సిసి అధికారఇ వై.సాయన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, నారాయణ, రాములు, ఫిజికల్ డైరెక్టర్ భూమన్న, ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చాంద్ పాషా...! తమాషా...!!

**- పని ఏదైనా పైసలు ఇవ్వాల్సిందే...**

**- ఒక్కోక్కరికి వద్ద నుండి వేలల్లో వసూళ్ళు**

**- అధికారులు ఎంపిటిసిపై చర్యలు తీసుకోవాలి ః భాదితులు**

సైదాపూర్, ప్రభాతవార్త ః

ఆయనో ప్రజాప్రతినిధి... ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏం పని చేయాలన్నా... పైసలు ఇవ్వాల్సిందే... వృద్ధాప్య, వితంతు, వికలాంగ పించన్లు అయినా... మరేదైనా పనైనా సరే ఏ పని చేయాలన్న ఆయన చేయి తడపాల్సిందే... అమాయకుల అవసరాలను అసరా చేసుకొని సంపాదనే ధ్యేయంగా ప్రజల వద్ద నుండి వేలల్లో డబ్బులు గుంజుతూ జేబులు నింపుకుంటున్నాడు. అవినీతి రహిత పాలనను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంటే ఆయన మాత్రం డబ్బులు దండుకునుడే పనిగా పెట్టుకున్నాడు. అసరా ఫించన్ల కోసం లబ్దిదారులు ఆ నాయకుని వద్దకు వెళ్తే ఒక్కో వ్యక్తి నుండి పది నుండి పన్నేండు వేల వరకు వసూలు చేసినట్లు భాదితులు వాపోతున్నారు. ప్రజల ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన సదరు నాయకుడే డబ్బులు అడుగుతుండడంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాల్లో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. సైదాపూర్ మండలం ఎలాబోతారం గ్రామ ఎంపిటిసి చాంద్‌పాషా వద్దకు ఏ పని కావాలని వెళ్ళిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో అసరా ఫించన్లు కోసం వెళ్ళిన వారి వద్ద నుండి వేలల్లో డబ్బులు తీసుకొని పని చేయకపోవడంతో తిరిగి చెల్లించాలని భాదితులు అడగడంతో ఈ విషయం బయటకు వచ్చింది. గ్రామంలో సుమారుగా 30 మంది వరకు గ్రామస్థుల నుండి అసరా ఫించన్లు ఇప్పిస్తానని, సదరన్ సర్టిఫికేట్ల కోసం అధికారులకు డబ్బులు ఇవ్వాలని చెప్పుతూ వారి వద్ద నుండి డబ్బులు తీసుకున్నాడు. గ్రామస్థుల నుండి డబ్బులు చేసి పనులు చేయకపోవడంతో భాధితులు ఎంపిటిసిని నిలదీయగా పని అయిపోతుందని గత ఆరునెలలుగా తిప్పుతుండడంతో చేసేది లేక డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి నెలలు గడుస్తున్న నేటికి చెల్లించడం లేదని భాదితులు వాపోతున్నారు. సదరు ఎంపిటిసిపై చర్యలు తీసుకొని తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని భాదితులు కోరుతున్నారు.



**- ఫించన్ కోసం డబ్బులు తీసుకున్నాడు ః వనమ్మ**

ఒంటరి మహిళ ఫించన్ ఇప్పించాలని ఎంపిటిసి అడిగితే డబ్బులు ఇవ్వాలని, ఇవ్వకుంటే పని కాదని అన్నాడు. మేం లేనోళ్ళమని ఎంత బ్రతిమిలాడిన పని కాదని కరకండిగా చెప్పడంతో తప్పని పరిస్థితిలో డబ్బులు ఇచ్చాము. ఫించన్ కోసం నా వద్ద నుండి రూ. 12 వేలను తీసుకున్నాడు. రోజులు గడుస్తుండడంతో వెళ్ళి అడిగితే అవుతుందని ఆగాలని చెప్తున్నాడు.



**- రిజిస్ట్రేషన్ చేపిస్తానని డబ్బులు తీసుకున్నాడు ః మల్లమ్మ**

ఇంటి కాగితాలు చేపిస్తానని చెప్పి డబ్బులు ఇవ్వాలని అడగగా రెండు సంవత్సరాల క్రితం ఇరువై వేల రూపాయలు ఇచ్చాము. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎంతకు పని కాకపోవడంతో వెళ్ళి అడగగా అవుతుందని, చేస్తున్నానని చెప్తున్నాడు. అధికారుల చర్యలు తీసుకొని మా డబ్బులు ఇప్పించాలని కోరుతున్నా.

## ఆర్థికపరమైన అవకాశాలను ట్రాన్స్‌జెండర్స్‌కు కల్పించాలి

**కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:

ఆర్థికపరమైన అవకాశాలను ట్రాన్స్‌జెండర్‌లకు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అధికారులకు సూచించారు.బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫిరెన్స్ హల్‌లో మహిళలు,పిల్లలు,వికలాంగులు,వయో వృధ్ధుల శాఖ



ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం,చట్టలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డుల మంజూరు కోసం ఒక క్యాంప్ నిర్వహించలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు.ట్రాన్స్‌జెండర్లకు ఆధార్,ఓటర్ ఐడి కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.ఒంటరి మహిళ,వృధ్ధుల ఆసరా పెన్షన్ల కింద ఒంటరిగా ఉండే వృధ్ధ ట్రాన్స్‌జెండర్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్‌లో కులం,ఆదాయం సర్టిఫికెట్‌ల దరఖాస్తుకు ఇబ్బందులు ఎదురవుతున్నయని ట్రాన్స్‌జెండర్‌లు కలెక్టర్ దృష్టికి తీసుకరాగ,తహసిల్దార్ కార్యాలయం నుంచి పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ ప్రియాంక ,జిల్లా సంక్షేమ అధికారి సభిత,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,జిల్లా అధికారులు,ట్రాన్స్‌జెండర్ జాతీయ డైరెక్టర్ సిమ్రాన్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతులకు లాభం చేకూర్చే పార్టీ

**-ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే**

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ రైతులకు లాభం చేకూర్చే పార్టీ అని రైతు పక్షపాతి అని పార్టీకి పేరుందని ఎమ్మెల్సీ టి. జివన్ రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం ఆద్వర్యంలోరైతు ధర్నా కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అథితులుగా వారు పాల్గోని మాట్లాడారు. చొప్పదండి నియోజక వర్గ కేంద్రంలో స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకుని ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ రైతులు ఎదుర్కుంటున్న సమస్యల్ని పిసిసి అద్యక్షలరాష్ట్రంలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేచ్చేందుకు రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతు దర్నా చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంతో పోల్చితే మెరుగుగా ఉండాలని 2004 లో దేశంలో ఎక్కడ లేని విధంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ అందించారని అన్నారు. రైతులు అంటే కాంగ్రెస్ పార్టీ రైతులకు లాభం చేకూర్చిన పార్టీ కాంగ్రెస్ రుణ మాఫీ చేస్తావా చేయవా అని సిఎంను నిలదీశారు. రాష్ట్రంలో 30 లక్షలు మంది సమస్యలు ఎదుర్కుంటున్నారని అన్నారు. రైతుకు బందు చేసి రైతుబీమా అంటూ మభ్యపెడుతున్నారని అన్నారు. కేంద్రం మోడి రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలోకి రావడం తో రైతులకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మెన్ పురం రాజేశం,జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, ఆరు మండలాల అద్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు మావురపు రాములు, చీకటి కుమారస్వామి, జక్కుల అనిల్ కుమార్, కట్టెకోల శ్రీనివాస్, నిజానపురం చందు, పెద్ది రాజేందర్, పెద్ది రాయుడు, పెద్ది శ్రీనివాస్, కొలుపురి శ్రీకాంత్, కట్టెకోల నవీన్, భీమయ్య, కనుమల్ల రాజశేఖర్, సంబోజి సునిల్, జాడి రాజు, గొల్లె సంపత్, సోమిడి శ్రీనివాస్, ఈర్ల స్వామి, కూకట్ల రాజేష్, వెల్మ తిరుపతిరెడ్డి, చిలుక సంజీవ్, మారం శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, తదితరులు పాల్గోన్నారు.




## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా 37, 45వ డివిజన్లను ఆయన పర్యటించారు. ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలను అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారి నుంచి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి డివిజన్‌ను సమస్యలు లేని డివిజన్‌గా మార్చడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణుగోపాల్ తదితరులున్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలోని ఆర్నకొండ, చొప్పదండి పట్టణంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్‌లను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ పరిశీలించారు. ఈ మేరకు నిర్మాణ స్థలాలను పరిశీలించి అర్హులైన వారికి ఇండ్లను కేటాయించాలని వారు సూచించారు. ఇండ్లను నాణ్యతతో నిర్మించాలని అన్నారు. ఈ సందర్బంగా శాసన సభ్యులు సుంకె రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని అర్హత కలిగిన వారికి డబుల్‌బెడ్‌రూమ్‌లను కేటాయిస్తామని అన్నారు. డబుల్ కేటాయింపులో ఎలాంటి పైరవిలకు తావులేదని వారి అర్హతలను బట్టి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, సర్పంచ్ దామేరవిద్యాసాగర్ రెడ్డి,ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కెతిరి మణిశంకర్ రెడ్డి, కాయిత సాయి, సిపెల్లి గంగయ్య, మాదూరి శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, అశోద రాజయ్య,షఫిక్ రహ్మాన్‌పాషా, మినుపాల తిరుపతిరావు, వల్లాల క్రిష్ణహరి, రాపెల్లి ఐలయ్య, కొత్తూరి రాజేందర్, సురేష్, పలువురు టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన జగిత్యాల కేజిబివి విద్యార్థిని

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి తెలంగాణ కరాటే ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో జగిత్యాల కేజిబివి స్కూల్‌కు చెందిన విద్యార్థికి పథకం ఈనెల 14వ తేదిన కోట్ల విజయభాస్కర్ స్టేడియంలో నిర్వహి ంచినటు వంటి రాష్ట్ర కరాటే పోటీల్లో విశేష ప్రతిభను కనబరిచిన ఎం.హి మజ అండర్ 14 కుమ్మితే (ఫైటింగ్) విభాగంలో కాంక్ష(బ్రాంచ్) పథకాన్ని కైవ సం చేసుకోవడం జరిగి ంది. విజయం పట్ల కస్తూర్భా స్కూల్ ప్రిన్సిపల్, కె.మధులత, ఉపాధ్యాయ బృంధం చిన్నారిని అభినందించారు.

